


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 285 | ఆదివారం 25 - 10 -2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,




# ఊహలతో కార్యకర్తలు కస్సు బుస్సు

## అయోమయంలో అభ్యర్థులు

బండిఆత్మకూరు
నంది పత్రిక అక్టోబర్ 24:

మండల ప్రాదేశిక సభ్యుల ఎన్నికలు ఇరు పార్టీ అభ్యర్థులను అయోమయానికి గురి చేస్తున్నాయి. అసలు ఏం జరుగుతుంది? ఎన్నికలు జరుగుతాయా? లేక రాజీలతో తమను దూరం పెడుతున్నారా అంటూ పార్టీ అభ్యర్థులు తికమక పడుతూ గందరగోళానికి గురి అవుతూ ఉన్నారు. ఈనెల 21 నుండి నామినేషన్ల పర్వం ప్రారంభమైన నాటినుండి మండలంలో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, అందులో మండల అధ్యక్షుడు పదవి స్థానం బీసీ మహిళలకు కేటాయించారు. అధ్యక్ష పదవి కోసం అధికారపక్షంలోని కొందరు గ్రామస్థాయి నాయకులు పోటీపడ్డారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో, ముందు పోటీ చేసి గెలుపొందండి. అధ్యక్ష పదవి సంగతి అప్పుడు చూద్దాం !అంటూ మెలిక పెట్టినట్లుగా సమాచారం. ముందు అధ్యక్ష పదవికి

ఆ ఊర్లో ఎంపీటీసీ స్థానం జనసేనకు కేటాయించారు అంట! అంటూ రాజకీయ చర్చలు. మరో ఊరిలో బిజెపికి ఎంపీటీసీ స్థానం అయిపోయిందట! అంటూ ఊహాగానాలు. మెజార్టీ ఉన్న గ్రామంలో ఎంపీటీసీ స్థానాలు వారికి కేటాయిస్తే ఇంక మేమెందుకు అంటూ మరో గ్రామంలో ఇరు పార్టీ కార్యకర్తల కస్సు బుస్సులు. ఇలాంటి సంఘటనలతో మండలంలో రాజకీయ చర్చలు సాగుతున్నాయి.




మిగతా 2లో

# షర్మిలకు జగన్ లేఖ..

### మేనకోడలి పెళ్లికి బెంగళూరు ఇల్లు వద్దని స్పష్టీకరణ



- చెల్లెలు షర్మిలకు జగన్ రాసిన లేఖను బయటపెట్టిన వైసీపీ
- కుమార్తె పెళ్లి తన బెంగళూరు నివాసంలో వద్దని లేఖలో జగన్ స్పష్టీకరణ
- తీవ్రమైన భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతాయని వివరణ
- ప్రత్యామ్నాయంగా హైదరాబాద్ లోటస్ పాండ్‌ను పరిశీలించాలని సూచన

# ఏపీ పరిషత్ పోరుకు పోటెత్తిన నామినేషన్లు.. నువ్వా నేనా అంటున్న టీడీపీ, వైసీపీ

- జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు భారీగా దాఖలైన నామినేషన్లు
- ఎంపీటీసీలకు 51,902, జెడ్పీటీసీలకు 5,724 నామినేషన్లు
- నామినేషన్ల దాఖలులో టీడీపీ, వైసీపీ మధ్య తీవ్ర పోటీ
- ప్రభుత్వంపై జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్న కూటమి
- జగన్‌ది 'హిట్ అండ్ రన్' రాజకీయమంటూ విమర్శలు

2లో



ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసింది. పరిషత్ పోరులో పోటీ చేసేందుకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల నుంచి భారీ ఎత్తున స్పందన లభించింది

# బొత్స చైతన్య నామినేషన్‌పై జనసేన అభ్యంతరం..

వైసీపీ జెడ్పీటీసీ అభ్యర్థి బొత్స చైతన్య నామినేషన్‌పై ఉత్కంఠ ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన జనసేన అభ్యర్థి కోట్ల రేవతి విజయనగరం కార్పొరేషన్‌లో ఓటు హక్కు ఉండటమే కారణం

2లో



# స్థానిక ఎన్నికలపై జగన్ ది 'హిట్ అండ్ రన్' ధోరణ

- వైసీపీ హయాంలో జరిగిన ఘటనలపై 'అదే హింస.. అవే అబద్ధాలు' పేరుతో బుక్‌లెట్ విడుదల
- గత ఐదేళ్లలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని చంద్రబాబు ఆరోపణ
- ప్రజల నమ్మకంతో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నామని వెల్లడి
- కోల్పోయిన బ్రాండ్ ఏపీని పునరుద్ధరించి, పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని స్పష్టీకరణ

2లో



వైసీపీ అధినేత జగన్ తీరుపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో జగన్ 'హిట్ అండ్ రన్' విధానాన్ని అవలంబించారని, క్రిమినల్ లిటిగెంట్‌గా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఘటనలపై 'అదే హింస.. అవే అబద్ధాలు.. అవే అరాచకాలు..' పేరుతో ఓ బుక్‌లెట్‌ను, సంబంధిత వీడియోలను

## ఎస్ఈసీ, పోలీసులపై అంబటి ఫైర్..

### రజనిపై దాడి దారుణమన్న మాజీ మంత్రి

2లో



## 'ఇండియా' కూటమి ర్యాలీ వద్దు.. రూ. 10,000 కోట్ల నష్టం వస్తుంది!:



నవంబర్ 1న ఢిల్లీలో 'ఇండియా' కూటమి ర్యాలీ వాయిదా వేయాలని వ్యాపారుల విజ్ఞప్తి

2లో

# విజయవాడ టీడీపీలో రెబల్స్‌పై వేటు.. ఏడుగురు నేతల సస్పెన్షన్!

- విజయవాడలో ఏడుగురు టీడీపీ నేతలపై సస్పెన్షన్ వేటు!
- కూటమి ధర్మానికి విరుద్ధంగా వ్యవహరించారంటూ పార్టీ ప్రకటన!
- రెబల్స్‌గా పోటీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్న టీడీపీ
- విజయవాడ కార్పొరేషన్ ఎన్నికల సీట్ల సర్దుబాటులో అసంతృప్తి
- సస్పెండైన నేతలతో పార్టీకి సంబంధం లేదని స్పష్టీకరణ

2లో



ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ టీడీపీ క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. విజయవాడ కార్పొరేషన్‌లో కూటమి ధర్మానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, రెబల్స్‌గా పోటీ చేస్తున్న ఏడుగురు నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. సస్పెండైన వారిలో కాకొల్లు మహేంద్ర నాథ్ (బాబీ), దేవరపు మాల్యాద్రి, గెడ్డం శ్రీనివాసరావు, కోట నారాయణ, చంద్రశేఖర్, కొమ్మినేని సురేశ్, మాదాల సత్యవతి ఉన్నారు. ఈ నేతలతో టీడీపీకి ఇకపై ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది.

# ఎవరి శాంతి కోసం నేను సంతకం చేయాలి?

- పోలీసులు జారీ చేసిన పీస్ బాండ్‌పై సంతకం చేయడానికి నేహా బోరా నిరాకరణ
- నిరసన తెలిపే హక్కును అణచివేసే ప్రయత్నమిది అని ఆరోపణ
- ఓటర్ల జాబితా తొలగింపుపై నిరసన తెలపడమే నేరమా అని ప్రశ్న
- శాంతి కేవలం ప్రభుత్వానికే కాదు, ప్రజలకు కూడా ఉండాలని వ్యాఖ్య

2లో



# ఊహాలతో కార్యకర్తలు కస్సు బుస్సు

అభ్యర్థిని ప్రకటిస్తే, మిగతా గ్రామాలలోనీ నాయకులు నిరుత్సాహానికి గురి అవుతారన్న విషయాన్ని గుర్తించి, అభ్యర్థి ఎంపిక విషయాన్ని ప్రకటించలేదన్న విషయం కూడా చర్చకు దారి తీస్తూ ఉంది.ఇక వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థుల విషయంలో కూడా ఇదే తంతు కొనసాగింది. ముందు అందరూ నామినేషన్లు వేయండి తర్వాత నేను చూసుకుంటా! అంటూ మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అభ్యర్థులకు అభయ హస్తమే ఇచ్చారు. దీంతో ఇరు పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు పరుగులు తీశారు. వైయస్సార్ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు వెళితే, మీరు తర్వాత రండి అంటూ పోలీసులు ఆంక్షలు విధించారు. ఒక్కోరోజు ఒక పార్టీకి నామినేషన్ల వేసేందుకు అవకాశం కల్పిస్తే,శాంతిభద్రతల పరిస్థితి అదుపులో ఉంటుందని పోలీసులు ఈ విధమైన ఆంక్షలు పెట్టారు. అయితే పోలీసులు అధికార పార్టీ నాయకులకు అండదండలు కల్పించాలన్న ఉద్దేశంతోనే, కుటిల ప్రయత్నానికి తెర తీశారు అన్న విమర్శలు వచ్చాయి. మరుసటి రోజు యధావిధిగా నామినేషన్ల పర్వం కొనసాగింది. ఈనెల 22న నామినేషన్ కేంద్రం వద్ద స్వల్ప పార్టీ ఘర్షణ జరుగుతుందని జిల్లా యంత్రాంగానికి ఒక వ్యక్తి సమాచారం అందజేయడంతో, జిల్లా పోలీసు యంత్రాంగం ఆగమేఘాల మీద వచ్చి పరిస్థితిని సమీక్షించాల్సి వచ్చింది. నామినేషన్ల ఘట్టం చివరి రోజు పోలీస్ యంత్రాంగం అన్ని పార్టీ అభ్యర్థులకు భరోసా కల్పించింది. ఈ నేపథ్యంలో తెలుగుదేశం వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థులతో పాటు బిజెపి జనసేన సిపిఎం ఇండియన్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన అభ్యర్థులందరూ తమ నామినేషన్లను దాఖలు చేశారు. మండలంలో మొత్తం మీద 14 ఎంపీటీసీ స్థానాలకు 94 మంది తమ నామినేషన్లను దాఖలు చేశారు. అయితే అసలు కథ ఇక్కడి నుండే ప్రారంభమైంది. ఒకవైపు అభ్యర్థులు నామినేషన్ లు వేసుకుంటుంటే, మరోవైపు రాజీమార్గాన అన్ని సర్దుబాటు అయిపోయాయి అంటూ పుకార్లు షికారులు చేశాయి. అధికార పక్షానికి 9, వైయస్సార్ పార్టీకి ఐదు సీట్ల కేటాయింపుతో రాజీ తంతు ముగిసిందని ప్రచారం జరిగింది. ఏ గ్రామాలలో ఏ పార్టీకి మెజార్టీ స్థానాలు ఇచ్చారు? మిగతా గ్రామాలకు ఎన్ని ఇచ్చారంటూ రెండు పార్టీల కార్యకర్తలు చిర్రు బుర్రు లాడుకుంటున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. కూటమి ప్రభుత్వంలో భాగంగా ఒక గ్రామానికి బిజెపి అభ్యర్థిని, మరో గ్రామానికి జనసేన పార్టీ అభ్యర్థిని ఎంపిక చేశారన్న వదంతులు గుప్పు మన్నాయి. ఎన్నికల కోసం ఆది నుండి గ్రామాలలో కత్తులు నూరుకుంటున్న ఇరు పార్టీల నాయకులు ఈ వదంతులతో అయోమయానికి గురవుతూ, తలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడింది. మాకు తెలియకుండా వారికి వారే రాజీమార్గాల ప్రయత్నాలు చేసుకుంటే ఇక గ్రామాలలో మా పరిస్థితి ఏమిటని రెండు పార్టీల నాయకులు ఆందోళనతో పాటు కలవరానికి గురి అవుతూ ఉన్నారు.

**జెడ్పిటిసి అభ్యర్థి విషయంలోనూ అయోమయం**

జడ్పిటిసి అభ్యర్థి ఎంపిక విషయంలో కూడా అయోమయమైన పరిస్థితి నెలకొని ఉంది. అధికార తెలుగుదేశం పార్టీ నుండి మండలం నుండి ఆరు మంది ఆశావాహులు జడ్పిటిసి అభ్యర్థి స్థానానికి పోటీ చేయాలని తమ ప్రతిపాదనను నాయకులకు పంపుకున్నారు. అయితే వీరి ప్రతిపాదనలు చెల్లుబాటు కాలేదు. ఆఖరి నిమిషంలో నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతి రెడ్డి తులసిరెడ్డి బండి ఆత్మకూరు మండల జడ్పిటిసి స్థానానికి తన నామినేషన్ను దాఖలు చేశారు. మరోవైపు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి జెడ్పిటిసి స్థానానికి నామినేషన్ను దాఖలు చేసుకున్నారు.

మరోవైపు వైఎస్ఆర్ పార్టీ నుండి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజం రెడ్డి సుజాతమ్మ, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి, దేసు వెంకట్రామిరెడ్డి, పిట్టం పెద్ద రామ సుబ్బారెడ్డి, వెంగళరెడ్డిపేట బాలీ శ్వర్ రెడ్డి, తమ నామినేషన్లను దాఖలు చేసుకున్నారు. జడ్పిటిసి ఎంపిక కూడా ఏకగ్రీవం అయిపోతుంది అన్న ఊహాగానాలు ఊపందు కుంటున్నాయి. రాజీ ప్రయత్నాల విషయాన్ని ఓ పార్టీ నాయకుడిని కదిలిస్తే! ఏమోనబ్బా! ఏమి జరుగుతుందో అర్థం కావడం లేదు. గ్రామాలలో నాయకుల నుండి విపరీతంగా నాకు కూడా ఫోన్లు వస్తున్నాయి. ఎవరు మాట్లాడుతున్నారో? ఎవరు రాతి చేస్తున్నారో? అంచనాలకు కూడా అంతు పట్టడం లేదు అంటూ సమాధానం ఇవ్వడం కొసమెరుపు.

## విజయవాడ టీడీపీలో రెబల్స్‌పై వేటు.. ఏడుగురు నేతల సస్పెన్షన్!

**ఎందుకీ సస్పెన్షన్?** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేస్తున్నాయి. ఈ క్రమంలో విజయవాడ కార్పొరేషన్‌లోని కొన్ని డివిజన్లను పొత్తులో భాగంగా జనసేన, బీజేపీలకు కేటాయించారు. అయితే, టీడీపీ నుంచి టికెట్ ఆశించి భంగపడిన కొందరు నేతలు అసంతృప్తికి గురై రెబల్స్‌గా, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగారు. ముఖ్యంగా 69వ డివిజన్‌ను కూటమి ఒప్పందంలో భాగంగా జనసేన పార్టీకి కేటాయించారు. అక్కడ టీడీపీ టికెట్ ఆశించిన కాకొల్లు మహేంద్రనాథ్ (బాబీ) పార్టీ ఆదేశాలను ధిక్కరించి రెబల్‌గా నామినేషన్ వేశారు. నామినేషన్ ఉపసంహరించుకోవాలని పార్టీ సూచించినా ఆయన పట్టించుకోలేదు. అలాగే, 1వ డివిజన్‌లో టీడీపీ అధికారిక అభ్యర్థి గుడిపాటి సౌజన్య కాగా, భార్యకు టికెట్ ఆశించిన కొమ్మినేని సురేశ్, మాదాల సత్యవతి వంటి వారు స్వతంత్రులుగా పోటీకి దిగారు. ఈ రెబల్ అభ్యర్థులకు సహకరిస్తున్న వారిని కూడా పార్టీ గుర్తించింది. మహేంద్రనాథ్‌తో పాటు ఆయనకు మద్దతిస్తున్న దేవరపు మాల్యాద్రి, గెద్దం శ్రీనివాసరావు, కోట నారాయణ, చంద్రశేఖర్‌లను కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. కూటమి ధర్మాన్ని పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఈ చర్యల ద్వారా పార్టీ అధిష్ఠానం స్పష్టమైన సంకేతాలు పంపింది.

## ఏపీ పరిషత్ పోరుకు పోటెత్తిన నామినేషన్లు.. నువ్వా నేనా అంటున్న టీడీపీ, వైసీపీ

రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ఉన్న 659 జెడ్పీటీసీ స్థానాలకు మొత్తం 5,724 నామినేషన్లు, 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఏకంగా 51,902 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల చివరి రోజున అత్యధికంగా జెడ్పీటీసీలకు 3,315, ఎంపీటీసీలకు 25,016 నామినేషన్లు రావడం ఎన్నికల వేడిని సూచిస్తోంది.నామినేషన్ల దాఖలులో అధికార, ప్రతిపక్ష పార్టీలు నువ్వా నేనా అన్నట్లు పోటీపడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ స్థానాలకు టీడీపీ తరఫున అత్యధికంగా 22,013 నామినేషన్లు దాఖలు కాగా, వైసీపీ నుంచి 20,556 మంది నామినేషన్లు వేశారు. ఇక జనసేన పార్టీ తరఫున 4,609 మంది, బీజేపీ నుంచి 1,150 మంది తమ అభ్యర్థిత్వాలను నమోదు చేసుకున్నారు.అదేవిధంగా, జెడ్పీటీసీ స్థానాలకు కూడా ప్రధాన పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంది. టీడీపీ తరఫున 2,078 నామినేషన్లు దాఖలు కాగా, వైఎస్ఆర్సీపీ నుంచి 1,815 మంది బరిలో నిలిచారు. కూటమిలోని జనసేన పార్టీ నుంచి 679 మంది, బీజేపీ తరఫున 255 మంది నామినేషన్లు వేశారు.

**జగన్‌పై కూటమి విమర్శలు**ఇంత భారీ సంఖ్యలో ప్రజాస్వామ్యబద్ధంగా నామినేషన్లు దాఖలైనప్పటికీ, కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అధికార పార్టీ నేతలు మండిపడుతున్నారు. జగన్ తీరును 'హిట్ అండ్ రన్' థియరీగా వారు అభివర్ణిస్తున్నారు. కేవలం ప్రెస్ మీట్లు పెట్టడానికే బెంగళూరు నుంచి అమరావతికి వస్తున్నారని, నిరాధార ఆరోపణలు చేసి తిరిగి వెళ్లిపోతున్నారని కూటమి పార్టీల నేతలు విమర్శిస్తున్నారు. క్షేత్రస్థాయి వాస్తవాలను గమనించకుండా జగన్ వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. మొత్తం మీద నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో పరిషత్ ఎన్నికల రాజకీయం మరింత వేడెక్కింది.

## ఎవరి శాంతి కోసం నేను సంతకం చేయాలి?

ఢిల్లీ పోలీసులు జారీ చేసిన 'పీస్ బాండ్' (శాంతి పత్రం)పై సంతకం చేసేందుకు అఖిల భారత విద్యార్థి సంఘం (ఆఇసా) జాతీయ అధ్యక్షురాలు నేహా బోరా నిరాకరించారు. నిరసన తెలిపే ప్రాథమిక హక్కును అణచివేసేందుకే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆమె ఆరోపించారు. "ఈ బాండ్ పై సంతకం చేసి నేను ఎవరి శాంతిని కాపాడాలి?" అని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలోని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్లమెంటరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు, ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను ప్రశ్నించడం వంటి అంశాలపై అక్టోబర్ 16న మండీ హౌస్ వద్ద జరిగిన నిరసనలో పాల్గొన్నప్పుడు తనను అదుపులోకి తీసుకున్నారని నేహా బోరా తెలిపారు. అనంతరం, భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 126 కింద ఢిల్లీ పోలీసులు అక్టోబర్ 17న తనకు నోటీసులు జారీ చేశారని చెప్పారు. విచారణ సమయంలో శాంతికి భంగం కలిగించకుండా ఉండేందుకు రూ.10,000 వ్యక్తిగత బాండ్‌తో పాటు ఒకరి పూచీకత్తు సమర్పించాలని ఆ నోటీసులో పేర్కొన్నారని వివరించారు."ప్రజాస్వామ్య నిరసనలను అరికట్టేందుకు శాంతి బాండ్లను ఒక ఆయుధంగా వాడుతున్నారు. ఈ బాండ్‌పై సంతకం చేస్తే, నిరసన తెలిపే రాజ్యాంగబద్ధ హక్కును స్వయంగా వదులుకున్నట్లే అవుతుంది. అందుకే నేను సంతకం చేయబోను" అని నేహా బోరా స్పష్టం చేశారు. ఆందోళన సమయంలో తాము శాంతికి భంగం కలిగించలేదని, పోలీసులే లాఠీఛార్జ్ చేయడం, మహిళల దుస్తులు చించడం, జర్నలిస్టులపై దాడికి పాల్పడటం వంటి హింసకు దిగారని ఆమె ఆరోపించారు. "శాంతి అనేది కేవలం ప్రభుత్వానికి మాత్రమే కాదు, ప్రజలకు కూడా ఉండాలి" అని ఆమె వ్యాఖ్యానించారు. పోలీసు నోటీసును సవాల్ చేస్తూ తాను దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసినప్పటికీ, కేసు యోగ్యతలను పరిశీలించలేదని నేహా తెలిపారు. విచారణలో పాల్గొనాలని మాత్రమే కోర్టు సూచించిందని, షోకాజ్ నోటీసు ఇచ్చి బాండ్‌పై సంతకం చేయాలని ఎవరినీ బలవంతం చేయలేరని ఆమె వాదించారు. ఇలాంటి బాండ్లను తమ సంఘం వ్యతిరేకిస్తూనే ఉంటుందని, వాటిని సాధారణ విషయంగా మార్చేందుకు అంగీకరించబోమని ఆమె తేల్చిచెప్పారు.

## ఏపీకి తుపాను గండం.. అధికారులతో చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

బంగాళాఖాతంలో తుపాను ఏర్పడే అవకాశముందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) అధికారులతో ఆయన సమావేశమై పరిస్థితిని అంచనా వేశారు. తూర్పు మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది తుపానుగా మారే ప్రమాదం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. దీని ప్రభావంతో రానున్న మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు

## మనువుపై అంత మనోవ్యథ ఎందుకు?

రాజకీయ బలిపశువు' శీర్షికన ప్రచురించిన దుగ్గరాజు శ్రీనివాసరావు వ్యాసం చదివాక ఈ వ్యాసాన్ని రాస్తున్నాను. మనువు అనేవాడు అసలు ఉన్నాడా? ఉంటే ఏ కాలం వాడు? ఆయన రాజా? మంత్రా? లేక ఋషా? కల్పిత పాత్రా అంటూ వ్యాసకర్త అనుమానాన్ని వ్యక్తపరిచారు. మళ్లీ తానే ఆయన ఉన్నట్టుగా కొన్ని వర్గాలవారు ఆయన్ని తమ వాదంలోకి లాగి బలిపశువును చేస్తున్నారని అంగలార్చారు. వ్యాసకర్త మనువుని అభిమానిస్తున్నాడా? ఆయన్ని వ్యతిరేకించే వారిని అభిశంసిస్తున్నాడా? అనే విషయాలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి.ఎక్కడో పశ్చిమాసియా, తూర్పు యూరప్ దేశాల మధ్యలో పుట్టి, బతుకుదెరువు కోసం వచ్చిన వలసవాదులైన ఆర్యులు, అప్పటికే ఎంతో ఉన్నత స్థితిలో ఉండి, సుసంపన్నమైన నాగరికత కలిగిన హరప్ప, మొహంజదారో నగరాల పాలకులను దేహీ అని భిక్షమడిగి నివాసాలు ఏర్పర్చుకున్నారు. ఇంత అద్భుతమైన అన్నపూర్ణ లాంటి ప్రాంతాన్ని ఎప్పటికీ వదిలి వెళ్లకూడదని నిశ్చయించుకున్నారు. శాశ్వతంగా తమ అస్తిత్వాన్ని ప్రబలంగా స్థాపించుకునేందుకు ఈ దేశ మూలవాసులను మొదలు తమ 'కర్మ, ధర్మ, పునర్జన్మ, వర్ణ శ్రమ భావజాల సిద్ధాంతం'తో లోబర్చుకొని మెల్లమెల్లగా వారిని తమ గుప్పిట్లోకి తీసుకున్నారు. వ్యతిరేకించిన కొంతమందిని ప్రత్యక్షంగా, మరి కొంతమందిని పరోక్షంగా హతమార్చారు. ఈ నీచుల వాదమే ఈ మనువు, మనుధర్మ శాస్త్రం.దుగ్గరాజు లేవనెత్తిన ప్రశ్నలో మనువు ఎక్కడివాడు? ఎప్పటివాడు అన్నదానికి కొంతమంది చరిత్రకారులు వ్యక్తపరిచిన అభిప్రాయం ఆయన క్రీ.పూ. 2వ శతాబ్దం నుంచి క్రీ.శ. 1వ శతాబ్దం మధ్యకాలంలో జన్మించి ఉండవచ్చు. ఆ ప్రకారం చూస్తే... ఆయన పుట్టిన కాలంలో బౌద్ధం ఉజ్జ్వలమైన స్థితిలో ఉంది. అప్పటి ఆర్య వర్గాల వారు సృష్టించిన వైదిక ధర్మం తుడిచిపెట్టుకుపోతున్న సందర్భంలో అది సహించలేని బుద్ధుడి వ్యతిరేకులు అదను చూసి రామాయణ, మహాభారత పురాణాలను సృష్టించారు. వీటితో పాటు నారద, పరాశర, యాజ్ఞవల్క్య వంటి అనేక ప్రతీఘాత స్మృతులను సృష్టించి, వాటిని అమలు చేయించిన మాయావాదులే మనువును కూడా సృష్టించారు. ఆ మనువు ఊహా చిత్రాన్ని రాజస్థాన్ హైకోర్టు ప్రాంగణంలో పెట్టించడానికి ప్రయత్నించిన మాయావాదుల సంగతి దుగ్గరాజుకు తెలియనట్టుంది. బుద్ధుడి కాలంలోనూ, ఆయన ప్రభావంతో రాజ్యాన్ని పరిపాలించిన సామ్రాట్ అశోక చక్రవర్తి కాలంలోనూ ఎక్కడా నిచ్చెన మెట్ల సమాజం ప్రస్తావన గానీ, కుల వివక్ష, అంటరానితనం అంశం గానీ లేదని... మరి అలాంటప్పుడు ఇప్పటి రాజకీయ నాయకులు ఆయన పేరుతో రాజకీయం చేయడం ఏమిటని తన ప్రశ్నగా కాకుండా, ఒక సామాన్యుడికి అనుమానం వచ్చినట్టుగా వ్యాసకర్త అడిగారు. అయితే ఎక్కడో పుట్టి ఈ దేశంలో బతకడానికి వచ్చిన ఆర్య, మనువాదుల మౌఖిక భాష అంటున్న సంస్కృతం, దాని మరో రూపమైన హిందీని... ద్రావిడ మూలాలు కలిగిన దక్షిణ భారతదేశ, ముఖ్యంగా తమిళనాడు ప్రజలు తమ సంస్కృతిని, సంప్రదాయాన్ని నాశనం చేసే ఆయుధమని ఇప్పటికీ 'హిందీ గో బ్యాక్' అనే ఉద్యమాన్ని సాగిస్తున్నారంటే... అది ఉత్తరం నుంచి దక్షిణానికి పాకినట్టు కాదా? అలాగే ఈ మనువాద భావజాల వాదులు శారీరక శ్రమ చేయకుండా కేవలం మాటలమ్ముకొని బతికే పరాన్నభుక్కులు. దక్షిణాదినా వారిని అనుసరిస్తున్నందుకే అది అన్ని ప్రాంతాలకూ పాకినట్టుగా అర్థం చేసుకోవాలి.ఇక మనుధర్మ శాస్త్రాన్ని ఎవరు రాయించారు? ఎందుకు రాయించారు? అలా రాసిన వారికే దానిని అమలు చేసే అధికారం ఎలా వస్తుందన్న ప్రశ్నలను వ్యాసకర్త లేవనెత్తారు. భారత రాజ్యాంగాన్ని రాయడానికి నియమించిన రాజ్యాంగ పరిషత్ కమిటీ... డా. బి.ఆర్.అంబేడ్కర్ నేతృత్వంలో రాజ్యాంగాన్ని రాసి, అప్పటి ప్రభుత్వానికి అందజేస్తే, దానిని పాలక వర్గాలు పాటించి, నడిపించాయి కదా? మరి మనువు తన స్మృతిని దేశమంతటా ఎలా పాకించగలిగాడు అన్న ప్రశ్నను లేవనెత్తడం విడ్డూరంగా లేదా?!ఎక్కడో యూరప్‌లో పుట్టిన ఆంగ్ల భాష ప్రపంచమంతా ఎలా పాకిందో వ్యాసకర్తకు తెలియదా? పాలకవర్గాలు తలచుకుంటే తాము కోరుకున్న రీతి చట్టాలను (స్మృతులను) రూపకల్పన చేయించి, అమలు చేయించలేరా? ఒకప్పటి మీసా, నాసా, ఇప్పటి ఉపా అర్బన్ నక్సలైట్ల నిర్మూలన వంటి చట్టాల వలే, ఈ మనుధర్మ శాస్త్రాన్ని అప్పటి రాజ్యాలు కాలక్రమంలో అంతటా విస్తరించి తమ ప్రభావాన్ని చూపెడుతూ కనీస మానవ హక్కులను కాలరాశాయి. అందుకే బుద్ధుడు, బసవేశ్వరుడు, పూలే, పెరియార్, నారాయణగురు, అంబేద్కర్, కాన్షీరాం వంటి వారు పోరాడారు. ఈ మధ్య పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీ కూడా అలాంటిదే. ఈ విషయాలను వ్యాసకర్త పరిగణనలోకి తీసుకుంటే బాగుండేది. దుగ్గరాజు వ్యాసాన్ని చదివిన వారికి మనువు ఉన్నాడో లేడో అనే డోలాయమాన స్థితి కలిగితే... శ్రీరాముడు, శ్రీకృష్ణుడి అస్తిత్వం ఏమవుతుందో? అలాగే బుద్ధుడి ప్రభావం చేత నాటి పురాతన వైదిక, మధ్యలో మారిన హైందవ, ఇప్పటి హిందూమతం అస్తిత్వం ఎలా ఉండేదో వ్యాసకర్త చెప్పి ఉంటే బాగుండేది. అప్పటి పాలకులైనా, ఇప్పటి పాలకులైనా (నయా సనాతన ధర్మకర్తలు) తమ రాజ్యాధికారాన్ని నిలుపుకోవడానికి ప్రయత్నిస్తున్నవారే. ఈ విషయాన్ని బుద్ధి జీవులందరూ గుర్తించి, జెన్‌జీలుగా అవతరిస్తూ జిల్ల పురుగులై దేశంలోనూ, ప్రపంచమంతా వ్యాపిస్తున్నారనే విషయాన్ని దుగ్గరాజు వంటి వ్యక్తులు గమనించవలసిన అవసరం ఎంతో ఉంది.

## వస్తోంది తుపాను కాదు.. అతి తీవ్ర తుపాను. ఏపీకి ఐఎండీ హెచ్చరిక

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఇది వేగంగా బలపడుతూ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ఇది రానున్న కొద్ది రోజుల్లో 'అతి తీవ్ర తుపాను'గా మారి రాష్ట్రంపై పెను ప్రభావం చూపనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. అక్టోబర్ 28న బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, యానాం తీర ప్రాంతాలకు 'ప్రీ-సైక్లోన్ వాచ్' జారీ చేసింది.న్యూఢిల్లీలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం శనివారం విడుదల చేసిన ప్రత్యేక బులెటిన్ ప్రకారం.. ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఇది ప్రస్తుతం విశాఖపట్నానికి ఆగ్నేయంగా 820 కిలోమీటర్లు, కాకినాడకు 910 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం తొలుత దక్షిణ దిశగా కదిలి, అక్టోబర్ 25న తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. ఆ తర్వాత దిశ మార్చుకుని పశ్చిమ-వాయవ్య దిక్కుగా ప్రయాణించి మరింత శక్తిని పుంజుకోనుంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ వ్యవస్థ అక్టోబర్ 26 నాటికి తుపానుగా, 27 నాటికి తీవ్ర తుపానుగా, 28వ తేదీ ఉదయం నాటికి అతి తీవ్ర తుపానుగా మారుతుంది. అక్టోబర్ 28వ తేదీన ఉదయం 11:30 గంటల ప్రాంతంలో బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉంది. ఆ సమయంలో గాలి వేగం గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని అధికారులు

## షర్మిలకు జగన్ లేఖ.. మేనకోడలి పెళ్లికి బెంగళూరు ఇల్లు వద్దని స్పష్టీకరణ

వైసీపీ అధినేత జగన్ తన సోదరి షర్మిలకు రాసిన ఓ లేఖను ఆ పార్టీ తాజాగా విడుదల చేసింది. షర్మిల కుమార్తె అంజలి వివాహానికి సంబంధించి అక్టోబర్ 9న రాసిన ఈ లేఖలో, పెళ్లి వేదిక విషయంలో జగన్ తన అభ్యంతరాలను, కారణాలను స్పష్టంగా వివరించారు.మేనకోడలు అంజలి వివాహం జరగనుండటం పట్ల జగన్ తొలుత సంతోషం వ్యక్తం చేశారు. అయితే, ఈ వేడుకను బెంగళూరులోని తన నివాసంలో నిర్వహించాలని షర్మిల కుటుంబం భావిస్తున్నట్లు తెలిసిందని, కానీ అక్కడ ఈ కార్యక్రమం నిర్వహిస్తే తీవ్రమైన భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతాయని ఆయన హెచ్చరించారు. భద్రత, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన అంశాలను విస్మరించవద్దని షర్మిలను కోరారు.బెంగళూరులోని ఇల్లు తన కుటుంబ నివాసమని, అక్కడ తాము సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఉందని జగన్ నొక్కిచెప్పారు. తన సొంత పిల్లల వివాహం విషయంలో కూడా భద్రత దృష్ట్యా తాను ఇలాంటి నిర్ణయమే తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ విషయంలో తన ఇబ్బందులను ఇప్పటికే కొందరి ద్వారా తెలియజేసినా, తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకపోవడం బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన పరిస్థితిని అర్థం చేసుకొని, దయచేసి మరో వేదికను ఎంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అవసరమైతే హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లోనైనా వివాహం జరుపుకోవచ్చని సూచించారు. అంజలి వివాహ ఏర్పాట్లకు సంబంధించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో, జగన్ వైఖరిని స్పష్టం చేసేందుకే వైసీపీ ఈ లేఖను విడుదల చేసినట్లు తెలుస్తోంది.

## బొత్స చైతన్య నామినేషన్‌పై జనసేన అభ్యంతరం..

విజయనగరం జిల్లాలో జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పూసపాటిరేగ మండలం నుంచి వైసీపీ జెడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బొత్స చైతన్య నామినేషన్‌పై జనసేన పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు జనసేన జెడ్పీటీసీ అభ్యర్థి కోట్ల రేవతి ఎన్నికల అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ వార్డులో బొత్స చైతన్యకు ఓటు హక్కు ఉందని, ఆయన ఓటర్ ఐడీ నంబర్ ఖజీఖ1667229 అని రేవతి తన ఫిర్యాదులో స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలో ఓటరుగా నమోదైన వ్యక్తి, పూసపాటిరేగ మండలం నుంచి జెడ్పీటీసీ అభ్యర్థిగా ఎలా నామినేషన్ దాఖలు చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై క్షుణ్ణంగా విచారణ జరిపి, నిబంధనల ప్రకారం బొత్స చైతన్య నామినేషన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారిని కోరారు. ఈ ఫిర్యాదుతో నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో బొత్స చైతన్య అర్హతపై ఉత్కంఠ నెలకొంది. అధికారులు ఈ ఫిర్యాదును పరిశీలించి నిర్ణయం తీసుకోనున్నారు.

## స్థానిక ఎన్నికలపై జగన్ ది 'హిట్ అండ్ రన్' ధోరణి

ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో నక్సల్స్, రాయలసీమలో ఫ్యాక్షన్ గొడవలు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే, గత ప్రభుత్వ హయాంలో ఒక రాజకీయ పార్టీయే శాంతిభద్రతలకు అతిపెద్ద సమస్యగా మారిందని విమర్శించారు. వైఎస్ హయాంలో ఫ్యాక్షనిజంతో ప్రజలు భయపడితే, 2019 తర్వాత వైసీపీ పాలనలో ఎన్నికలను అపహాస్యం చేసి, పాలనను పూర్తిగా విధ్వంసం చేశారని ఆరోపించారు. స్వయానా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తన ప్రాణాలకు భయం ఉందని ఫిర్యాదు చేసే దుస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వ అరాచకాలకు, విధ్వంసకర పాలనకు విసిగిపోయిన ప్రజలు 2024 ఎన్నికల్లో చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం రికార్డు స్థాయిలో 94 శాతం స్ట్రైక్ రేట్‌తో, 57 శాతం ఓట్లను సాధించిందని, ఇది ప్రజలు మాపై పెట్టుకున్న అపారమైన నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అధికారంలోకి వచ్చిన రోజు నుంచే పనిలో నిమగ్నమయ్యామని చెప్పారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు అంశాలపై ప్రధానంగా దృష్టి సారించిందని ముఖ్యమంత్రి వివరించారు. గత పాలనలో దెబ్బతిన్న 'బ్రాండ్ ఏపీ'ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాండ్ ఇమేజ్‌తోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగామని గుర్తుచేశారు. పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇవ్వడం ద్వారానే ఉపాధి కల్పన సాధ్యమవుతుందని, కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా, అవి ఉత్పత్తి దశకు వెళ్లేంత వరకూ ఫాలో అప్ చేసే పటిష్టమైన విధానాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీకి మళ్లీ పెట్టుబడులు వస్తున్న విషయాన్ని పొరుగు రాష్ట్రాలతో పాటు యావత్ దేశం గుర్తిస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఎస్ఈసీ, పోలీసులపై అంబటి ఫైర్..

**ఎస్ఈసీ, పోలీసులు టీడీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారన్న అంబటి**

**నామినేషన్లు వేయకుండా వైసీపీ నేతలపై దాడులు చేస్తున్నారని ఆరోపణ**

**జనసేన, బీజేపీ అభ్యర్థులపైనా టీడీపీ దాడులు చేస్తోందని విమర్శ**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో హింసను ప్రేరేపిస్తూ ఎన్నికలు నిర్వహించడం ఎందుకని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) న్యాయం, ధర్మంతో కాకుండా టీడీపీకి అనుకూలంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏపీలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని విమర్శించారు. నామినేషన్ కేంద్రాల్లో పోలీసులు, టీడీపీ నాయకులు కలిసి వైసీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను లాక్కొని, వారిపై దాడులు చేస్తున్నారని అంబటి ఆరోపించారు. మాజీ మంత్రి విడదల రజనిపై పోలీసులు దాడి చేయడం దారుణమని, తమ నేతలను ఎందుకు హౌస్ అరెస్టులు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు సజావుగా జరగకపోతే అది చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యమే అవుతుందని అన్నారు. కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన జనసేన, బీజేపీ అభ్యర్థులను కూడా టీడీపీ వాళ్లు కొడుతున్నారని అంబటి వ్యాఖ్యానించారు. చంద్రబాబును మోస్తున్న జనసేన నాయకులపైనే దాడులు జరుగుతున్నాయని, పవన్ కల్యాణ్ భస్మాసుర హస్తాన్ని నెత్తిన పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ గూండాలు మహిళల చీరలు లాగుతూ దుర్మార్గాలకు పాల్పడుతున్నారని, ఈ అరాచకాలకు చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్ తప్పకుండా పర్యవసానాలు అనుభవిస్తారని అంబటి రాంబాబు హెచ్చరించారు.

## 'ఇండియా' కూటమి ర్యాలీ వద్దు.. రూ. 10,000 కోట్ల నష్టం వస్తుంది!: రాహుల్ గాంధీకి వ్యాపారుల విజ్ఞప్తి

ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబర్ 1న 'ఇండియా' కూటమి నిర్వహించ తలపెట్టిన భారీ ర్యాలీని వాయిదా వేయాలని వ్యాపార వర్గాలు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని కోరాయి. దీపావళి పండగ సీజన్‌లో ఈ ర్యాలీ నిర్వహిస్తే సుమారు రూ.10,000 కోట్ల మేర వ్యాపార నష్టం వాటిల్లుతుందని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సీటీఐ ఛైర్మన్ బ్రిజేష్ గోయల్ లేఖ రాశారు.పండగ సీజన్‌ను దృష్ట్యా ఉంచుకుని నవంబర్ 10 తర్వాత ర్యాలీని నిర్వహించాలని ఆయన ఆ లేఖలో సూచించారు. నవంబర్ 6న ధంతేరస్, నవంబర్ 8న దీపావళి ఉన్న నేపథ్యంలో కొనుగోళ్ల కోసం ప్రజలు భారీగా మార్కెట్లకు వస్తారని, ఈ సమయంలో ర్యాలీ నిర్వహిస్తే వాణిజ్య కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. దీపావళి పండగ వేళ ఢిల్లీ వ్యాప్తంగా బంగారం, వెండి, ఎలక్ట్రానిక్స్, వస్త్రాలు, గృహోపకరణాలు, డ్రై ఫ్రూట్స్, స్వీట్లు, వాహనాలు, స్థిరాస్తి, గిఫ్ట్ ఆర్టికల్స్ వంటి అన్ని రంగాల్లో కలిపి సుమారు రూ.25,000 కోట్ల మేర వ్యాపారం జరుగుతుందని సీటీఐ అంచనా వేసింది. జరామ్‌లీలా మైదానానికి ఐదు కిలోమీటర్ల పరిధిలోనే చాందినీ చౌక్, సదర్ బజార్ వంటి సుమారు 20 హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లు ఉన్నాయని, ర్యాలీ కారణంగా విధించే ట్రాఫిక్ ఆంక్షలతో ఈ ప్రాంతమంతా స్తంభించిపోయే ప్రమాదం ఉందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత అక్టోబర్ మాసంలో సెంట్రల్ ఢిల్లీలో జరిగిన పలు ర్యాలీలు, రహదారుల మూసివేత వల్ల ఇప్పటికే వ్యాపారులు రూ.3,000 కోట్ల వరకు నష్టపోయారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఓటర్ల జాబితా సవరణలో "ఓట్ల చోరీ" జరిగిందన్న ఆరోపణలతో, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'ఇండియా' కూటమి ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నీ దర్శించుకున్న వ్యాపారవేత్త గోళ్ళ రాజేష్.

### రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి.





**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 24 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం పెద్ద బండలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నీ ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ రాజేష్ దర్శించుకున్నారు.ఆలయ కమిటీ గోళ్ళ రాజేష్ ను సాదరంగా ఆహ్వానం పలికారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గోళ్ళ రాజేష్ మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జగత్తులో జరిగే విషయాలు తెలియజేసిన విషయాలు గుర్తు చేశారు.ఆయన కాలజ్ఞానంలో దేశాలు జరిగే సంఘటనలు స్వంతంగా రాసిన కాలజ్ఞాన పత్రాల్లో లిఖించిన వాటి ఆధారంగానే జరిగిన సంఘటనలు తెలుసుకున్నామన్నారు.ఆయన రాసిన కాలజ్ఞానం లో చెప్పిన విషయాలు నిజం అవుతున్నాయని అన్నారు.ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఏలినివో సమస్య సైతం కాలజ్ఞానంలో మంచినీటి కొరత వస్తుందని,ప్రజలు మొక్కలు పెంచడంలో,చెరువులు,కుంటలు,బావులు ఆక్రమించడంతోనే మంచినీటి సమస్య వస్తుందని ఆయన చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రజలు అందరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.అనంతరం గోళ్ళ రాజేష్ ను ఘనంగా సన్మానించారు.

## సుహైల్ రానా ప్రచారానికి ప్రజల్లో విశేష స్పందన



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 24 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని స్థానిక 44వ వార్డులో రోజాకుంటా ప్రాంతంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ(పండు)తో కలిసి ప్రచారం నిర్వహించారూ. వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని

కౌన్సిలర్ అభ్యర్థి,యువ న్యాయవాది సుహైల్ రానా పేర్కొన్నారు.

**ఈ సందర్భంగా సుహైల్ రానా మాట్లాడుతూ** యువతకు సేవ చేసే అవకాశం కల్పించాలని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రతినిధిగా మంచి సంకల్పంతో 44వ వార్డు ప్రజల ముందుకు వచ్చానన్నారు.రాజకీయాలు అంటే కేవలం పదవి కాదు, అదొక బాధ్యత అని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా ప్రధాన కర్తవ్యంగా ముందుకు సాగుతానని న్యాయవాదిగా ఎల్లప్పుడూ 44వ వార్డు ప్రజల పక్షాన నిలబడి పోరాడేందుకు నేను సిద్ధంగా ఉన్నానని నవంబర్ 1వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే, 44వార్డును అన్ని రంగాల్లోనూ ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు ఎస్ కె బాషా. రఫీ.ఆర్షద్.అలీ రాఘవ ముల్లా ఖాజా హుస్సేన్ నారాయణ మధు ఓబులేసు ఇర్ఫాన్ ఎస్డీపిఐ నాయకులు కరిముల్లా సోహైల్ తదితరులు పాల్గొన్నారు



## నంద్యాల గడ్డపై శిల్పా రవిరెడ్డి రౌద్రప్రసంగం... కూటమి నేతల అరాచకాలపై నిప్పులు!

### “నంద్యాల అభివృద్ధి అంటేనే వైఎస్సార్‌సీపీ..

### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కూటమికి ఓటుతోనే తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చిన - మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి...





**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 24 ( నంది పత్రిక )** నంద్యాల పురపాలిక పోరు రసవత్తరంగా మారుతున్న వేళ... మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రచార పర్వంలో నిప్పులు చెరిగారు! పట్టణ అభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి హోరెత్తించిన ఆయన, కూటమి నేతల అవినీతి, అరాచకాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని, నేడు కూటమి నాయకులు సాగిస్తున్న దుర్మార్గపు పాలనను ఏకిపారేశారు. నంద్యాల మున్సిపాలిటీని మళ్లీ ప్రగతి పథంలో నడిపించాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించి తీరాల్సిందేనని శిల్పా రవిరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని కీలక వార్డులలో ఆయన పర్యటించారు. చైర్మన్ అభ్యర్థి అమీర్ బాషాతో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు:18 వార్డు వాసగిరి సువర్ణ,21వ వార్డు అభ్యర్థి: అంకిరెడ్డి ప్రదీప్ రెడ్డి, 50 వార్డు అభ్యర్థి సాయి లలిత 19 వ వార్డు అభ్యర్థి సుబ్బరాయుడు వీరందరితో పాటు చైర్మన్ అభ్యర్థి అమీర్ బాషాను ‘ఫ్యాన్‘ గుర్తుపై భారీ ఓట్లతో గెలిపించాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషాతో కలిసి ఆయన నంద్యాల వీధుల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అంటేనే అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు అని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్న కూటమి నేతలు, మంత్రుల తీరుపై శిల్పా రవిరెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డు స్థలాన్ని కబ్జా చేసి టీడీపీ కార్యాలయానికి కేటాయించడంపై నిప్పులు చెరిగారు. ప్రజా ఆస్తులను పార్టీ కార్యాలయాలకు దోచిపెడుతున్న ఈ దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కదంతొక్కారు.

## పుర పాలక ఎన్నికల లో కూటమి అభ్యర్థులను గెలిపించండి: డాక్టర్ రవి కృష్ణ

### నంద్యాల పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తాను: డాక్టర్ బాబన్

### నంద్యాల పుర పాలక చైర్మన్ గా తెలుగు దేశం అభ్యర్థి డాక్టర్ బాబన్ ఘన విజయం తధ్యం: డాక్టర్ రవి కృష్ణ

### ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు కూటమి అభ్యర్థులను విజయ పథంలో నడిపిస్తాయి.

### డాక్టర్ బాబన్ కు మద్దతు తెలిపిన వివిధ సంస్థల ప్రతినిధులు

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 24 ( నంది పత్రిక )** నంద్యాల పురపాలక చైర్మన్ పదవికి కూటమి తరపున పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ బాబన్ నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం,కళారాధన,

వివిధ స్వచ్ఛంద సంస్థల కేంద్ర కార్యాలయానికి ప్రచారం లో భాగంగా రావడం జరిగింది. డాక్టర్ బాబన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ అభివృద్ధి కోసం పెద్దలు,మేధావుల సలహాలతో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు,అంతర్జాతీయ లయన్స్ సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్,నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం,నంద్యాల జిల్లా చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు,కళారాధన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ఈ సందర్భంగా డాక్టర్ బాబన్ ను సత్కరించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ బాబన్ తో పాటు కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని ప్రకటించారు.కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, మంత్రి ఫరూక్ ల



నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు కూటమి అభ్యర్థుల విజయానికి దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి,సినీ,టీవీ, నాటక రంగ నటులు ఎస్.ఆర్.ఎస్.ప్రసాద్, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు,కళారాధన కార్యవర్గ సభ్యులు శివరామిరెడ్డి,పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు రామయ్య , దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు వెంకటరావు, రంగస్వామి,తెలుగు దేశం పార్టీ నాయకులు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దినేష్ గౌడ్ విస్తృత ప్రచారం

### ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థన



**డోన్ నంది పత్రిక, అక్టోబర్ 24** డోన్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా పట్టణంలోని కొండపేట పరిధిలో ఉన్న 15వ వార్డులో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థి టి.ఈ. దినేష్ గౌడ్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బోయ చైతన్యను కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తారని వివరించారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి పార్టీ అభ్యర్థులకు మద్దతు కోరారు. వార్డు ప్రజలు సైతం ప్రచారంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో సందడి నెలకొంది. ఓటర్లను నేరుగా కలుసుకుంటూ తమ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నాగార్జున గౌడ్, కన్నబాబు, కొమ్ము రవి, కిట్టు, వెంకట రాముడు, మక్బుల్, లాజరు, భరత్, సోహెల్, రాజేష్, సీమోను, భూషణం, శిక్షావలి, గణేష్ గౌడ్, నూతన్, మాబు హుస్సేన్‌తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## డోన్‌లో వైఎస్సార్‌సీపీకి షాక్!

### టీడీపీలోకి 19వ వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షుడు భాస్కర్

### కోట్ల సుజాతమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిక

**డోన్ నంది పత్రిక, అక్టోబర్ 24:** డోన్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైఎస్సార్‌సీపీకి చెందిన నాయకులు ఒక్కొక్కరుగా తెలుగుదేశం పార్టీలో చేరుతుండటంతో పట్టణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా డోన్ పట్టణంలోని 19వ వార్డుకు చెందిన వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు భాస్కర్ ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.శనివారం డోన్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కోట్ల సుజాతమ్మ సమక్షంలో భాస్కర్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు టీడీపీలో చేరుతుండటం ఆ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతోంది. ముఖ్యంగా 19వ వార్డులో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పనిచేసిన భాస్కర్ టీడీపీలో చేరడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ప్రచారం ఊపందుకున్న సమయంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు ఆయా పార్టీల రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్న నేపథ్యంలో నాయకుల చేరికలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. 19వ వార్డులో భాస్కర్ చేరిక టీడీపీకి ఎంతవరకు రాజకీయంగా కలిసివస్తుందో, ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మర్రి రమణ, సుభాన్, కాకాని దాస్, జాన్సన్, మహేష్, ఆనంద్, టైలర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలను సీఎం చంద్రబాబు మోసం చేశారు: బుగ్గన అర్జున్ రెడ్డి.



**బేతంచెర్ల అక్టోబర్ 24 ( నంది పత్రిక ).** బేతంచెర్ల సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా సీఎం చంద్రబాబు ప్రజలను మోసం చేశారని ఎపి ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి తనయుడు యువ నాయకులు బుగ్గన అర్జున్ రెడ్డి విమర్శించారు. శనివారం బేతంచెర్ల పట్టణంలోని వైసీపీ అభ్యర్థులు 8 వ వార్డు అభ్యర్థి దూదేకుల ఇమామ్ హుస్సేన్ (మాచీ), 9వ వార్డు అభ్యర్థి పోలా మహేంద్ర రెడ్డి,10వ వార్డు అభ్యర్థి పాపసాని తిరుమలేష్ రెడ్డి,బేతంచెర్ల నగర పంచాయితీ చైర్మన్ అభ్యర్థి దూదేకుల దస్తగిరికి మద్దతుగా బుగ్గన అర్జున్ రెడ్డి ఇంటింటికీ తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, జస్వంత్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, డక్కీ శేఖర్, నజీరు, రియాజ్, ఇలియాజ్, మహేంద్ర, సురేష్, రవి, ౦౦౦ కాజా, రమణ వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్లలో వైసీపీలోకి 20 కుటుంబాలు చేరిక.



**బేతంచెర్ల అక్టోబర్ 24 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని సంజీవ నగర్ కాలనీలో ఉన్న బుడగ జంగాల పేటకు చెందిన 20 కుటుంబాలు టీడీపీ, మరియు జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు బుగ్గన అర్జున్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బైలపాటి జమ్మన్న, బైలపాటి మారెప్ప, బైలపాటి సుంకయ్య, బైలపాటి చిన్న కులాయప్ప, బైలపాటి మధుశేఖర్, బైలపాటి ప్రసాద్, తోట శ్రీను, తోట సుంకయ్య, తోట శంకర్, బైలపాటి శ్రీను, బైలపాటి సుబ్బరాయుడు, బైలపాటి చిన్న మద్దిలేటి, బైలపాటి మద్దిలేటి, బైలపాటి కళ్యాణ్, వడ్డే నరసింహుడు, వడ్డే రంగడు, తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. కటారికొండ మద్దిలేటి, కేశవ నాయుడు,దండంగుల సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి మండల వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తుజావలి, నగర పంచాయతీ చైర్మన్ అభ్యర్థి దూదేకుల దస్తగిరి, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్ పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభయ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో బోయ చైతన్య ఎన్నికల ప్రచారం ప్రారంభం

**డోన్ నంది పత్రిక, అక్టోబర్ 24:** డోన్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఇందులో భాగంగా డోన్ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయ చైతన్య తరఫున ఆమె భర్త పోస్ట్ ప్రసాద్ 29వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా శ్రీ అభయ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆశీస్సులతో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రజలను నేరుగా కలుసుకుంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి బోయ చైతన్యను గెలిపించాలని, అలాగే 29వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వడ్డే మహేష్‌కు మద్దతు తెలపాలని ఓటర్లను అభ్యర్థించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులోని ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వడ్డే మహేష్, సీనియర్ నాయకులు దారా ప్రతాపరెడ్డి, డోన్ యూత్ వింగ్ అధ్యక్షుడు చలం వంశీ, మాజీ కౌన్సిలర్ మేకల రాజు, వడ్డే రంగస్వామి, సోషల్ మీడియా ప్రతినిధి ఆలా ఎల్లిశ్వర్, డీలర్ మల్లికార్జున రెడ్డి, ఫ్రాన్సిస్, కోళ్ల విజయ్, కోళ్ల శివ, యు. సురేష్, మధు, మనోహర్, భూపాల్, భరత్, ఇంద్రానగర్ కమిటీ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సజావుగా నామినేషన్ల స్క్రూట్నీ ప్రక్రియ



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివారెడ్డి, ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట శివల అధ్యక్షతన ఎంపీటీసీ అభ్యర్థులు ధాఖలు చేసిన నామినేషన్లకు నిర్వహించే స్క్రూట్నీ ప్రక్రియ సజావుగా జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు అభ్యర్థులు వేసిన నామినేషన్ పత్రాలలో ఏమి తప్పులు ఉన్నాయి, ఏమైనా పత్రాలు లేవా, ఇందులో అభ్యర్థి వయస్సు, నియోజకవర్గ ఓటరు జాతిలో పేరు ఉండడం, కుల ధృవీకరణ పత్రాలు, ప్రతిపాదకులు సరిగ్గా ఉన్నారా లేదా, సమర్పించిన అఫిడవిట్, సంతకాలు, డిపాజిట్ రశీదులు పూర్తి స్థాయిలో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో మొత్తం 12 గ్రామ పంచాయతీలకు గాను 9 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయన్నారు. వీటికి ఈనెల 21వ తేదినుంచి 23 వరకు నామినేషన్లు ప్రక్రియ నిర్వహించగా మొత్తం 49 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారన్నారు. వీటికి స్క్రూట్నీ ప్రక్రియ నిర్వహించగా 49 నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని వాటన్నింటిని అమోదించామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు దాసరి మేరి, ఉమారాణి, తదితరలు ఉన్నారు.

## తిమ్మాపురం నామినేషన్ పరిశీలన కేంద్రాన్ని తనిఖీ చేసిన : ఏఎస్పీ సుస్మిత

### నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశం..



**మహానంది అక్టోబర్ 24 (నంది పత్రిక):-** ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ సుస్మిత పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో జరుగుతున్న ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన కేంద్రాన్ని ఆమె స్వయంగా సందర్శించి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా 144 సెక్షన్, 100 మీటర్ల పరిధి నిబంధనను పకడ్బందీగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ తీరును రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ శివాంజల్ ను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రాదేశిక ఎన్నికల నామినేషన్ల పరిశీలనకు పటిష్ట బందోబస్తు...

### నంద్యాల ,సిరివెళ్ల, రుద్రవరం, ఆళ్లగడ్డ నామినేషన్ పరిశీలన కేంద్రాలను తనిఖీ ఎస్పీ



**నంద్యాల క్రైం, అక్టోబర్24(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రాదేశిక ఎన్నికల నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా నంద్యాల జిల్లా పోలీసు శాఖ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నామినేషన్ల పరిశీలన జరుగుతున్న కేంద్రాలు, సంబంధిత కార్యాలయాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నంద్యాల, సిరివెళ్ల, రుద్రవరం, ఆళ్లగడ్డ తదితర ప్రాంతాల్లోని నామినేషన్ పరిశీలన కేంద్రాలను స్వయంగా సందర్శించి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో అనధికార వ్యక్తులు గుమికూడకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళి అమలయ్యేలా, నామినేషన్ల పరిశీలన ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అభ్యర్థులు, ఎన్నికల అధికారులు తమ విధులను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ప్రాదేశిక ఎన్నికల ప్రక్రియ మొత్తం శాంతియుతంగా జరిగేలా జిల్లా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు సబ్ కలెక్టర్ మనీషా, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామాంజనేయుడు సంబంధిత పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు విరాళం



**బనగానపల్లె అక్టోబర్ 24నందిపత్రిక** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం కు అనంతపురం జిల్లా, గండికోట శివ వారి ధర్మపత్ని శైలజ మరియు వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25,116 చందాను శనివారం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.

## లక్ష్మీ తండాలో నాటుసారా స్వాధీనం

### ఎన్నికల నేపథ్యంలో ఆరుగురిపై బైండోవర్ కేసులు నమోదు



**డోన్ నంది పత్రిక, అక్టోబర్ 24:** నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు డోన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ఎం.డి. జఫ్రుల్లా ఆధ్వర్యంలో ప్యాపిలి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా అలెబాద్ తండాలో తనిఖీలు చేపట్టగా ఎలాంటి అక్రమాలు గుర్తించలేదని అధికారులు తెలిపారు.అనంతరం బోయనుచెరువుపల్లి, లక్ష్మీ తండా, రాచర్ల, కొమ్మమర్రి గ్రామాల్లో నాటుసారా తయారీ, విక్రయాలపై అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ తండాలో ఓ మహిళ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన ఆరు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. సదరు మహిళపై కేసు నమోదు చేసి డోన్ కోర్టులో హాజరుపరిచినట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు.

**ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక చర్యలు** ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆరుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని డోన్ తహసీల్దార్ ఎదుట హాజరుపరిచినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం విక్రయాలు, నాటుసారా తయారీ, విక్రయాలపై నిరంతరం నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ దాడుల్లో ఎస్ఐలు పి. దౌలత్ ఖాన్, ఓ. సోమశేఖర్, హెడ్ కానిస్టేబుళ్లు సుధాకర్ రెడ్డి, శేషన్న, కానిస్టేబుళ్లు రంగస్వామి, గోపాల్ సింగ్, శివపార్వతి పాల్గొన్నారు.



## నంద్యాల మున్సిపాలిటీ 37వ వార్డు వైఎస్సార్సీపీ కౌన్సిలర్ అభ్యర్థి షేక్. షహనాజ్ ఇంటింటి ప్రచారం..



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 24 ( నంది పత్రిక )** నంద్యాల మున్సిపాలిటీ 37వ వార్డు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ అభ్యర్థి షేక్ షహనాజ్ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రజల ఆదరణ మాకు ఎప్పుడూ ఉంటుందని, గతంలో నేను కౌన్సిలర్ గా ఈ వార్డుకు పనులు చేశానన్నారు. ఆ నమ్మకంతోనే ప్రజలు మా మీద ప్రేమ, అభిమానం, ఆప్యాయతలు చూపిస్తూ ప్రతి ఇంటి దగ్గర పూలతో ఆహ్వానించారు. ఈసారి కూడా మీకే ఓటు వేసి గెలిపిస్తామని మీరు ఈ వార్డుకు చేసిన సేవలు, ఏ సమస్య వచ్చినా ముందుండి సమస్య తీరుస్తారని మమ్మల్ని ప్రజల ఆదరించారనీ ఆమె పేర్కొన్నారు. ఈసారి కూడా నంద్యాల మున్సిపాలిటీ 37వ వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని, వార్డులో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని నాకు ఓటు వేసి గెలిపించవలసిందిగా ప్రజలను కోరిన 37వ వార్డు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ అభ్యర్థి షేక్. షహనాజ్ కోరారు. వైఎస్ఆర్సిపి నాయకులు షేక్ రహమతుల్లా మాట్లాడుతూ ఈ వార్డు ప్రజలకు ఎప్పుడూ నేను అందుబాటులో ఉంటానని, ఆయన ప్రతి సమస్యను కూడా పరిష్కరిస్తామని 24×7 మీకు అందుబాటులో ఉంటామని, మాకు ఓటు వేసి అలాగే వైయస్ఆర్సీపీ నంద్యాల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి దాల్మిల్ అమీర్ కి కూడా ఓటు వయసు గెలిపించమని కోరారు...



## పరిశీలనలో 82 నామినేషన్లు చెల్లుబాటు

**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 24:** బండి ఆత్మకూరు మండలంలో శనివారం ఎంపీటీసీ అభ్యర్థులకు సంబంధించిన నామినేషన్ల పరిశీలనలో 82 చెల్లుబాటు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి లీలావతి ప్రకటించారు. మూడు రోజులపాటు జరిగిన నామినేషన్ ప్రక్రియలో 94 మంది వివిధ పార్టీల నుండి దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. వీటిలో 11 నకిలీ దరఖాస్తులుగా గుర్తించడం జరిగిందని, ఒక దరఖాస్తు తిరస్కరణకు గురైందని తెలిపారు. వీటిలో వైఎస్ఆర్ పార్టీకి చెందిన 36 ,టిడిపికి చెందిన 31,జనసేనకు చెందిన రెండు, బిజెపికి ఆరు, సిపిఎం రెండు, కాంగ్రెస్ ఒకటి, స్వతంత్ర అభ్యర్థులు నలుగురు, కలిపి మొత్తం 82 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకుల దరఖాస్తులు అంగీకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనలో తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి పాల్గొన్నారు. దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జగన్మోహన్ పోలీసు సిబ్బందితో బందోబస్తు చర్యలు చేపట్టారు.

# ఎన్నికల విధుల్లో అప్రమత్తత, నిబంధనల అమలు, రికార్డుల నిర్వహణ అత్యంత కీలకం

### పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించి, ప్రతి అంశాన్ని నమోదు చేయాలి

### మైక్రో అబ్జర్వర్లకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి దిశానిర్దేశం



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు పక్కాగా అమలవుతున్నాయా లేదా అనే అంశాన్ని నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు కృషి చేయాలని స్పష్టం చేశారు.శనివారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఎన్నికల విధులు, బాధ్యతలు, అనుసరించాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....పోలింగ్ ప్రారంభానికి ముందు బ్యాలెట్ బాక్స్ ఖాళీగా ఉందని పోలింగ్ ఏజెంట్లకు చూపించడం, నిబంధనల ప్రకారం పేపర్ సీల్ వేయడం, అవసరమైన సంతకాలు తీసుకోవడం, ఓటింగ్ రహస్యాన్ని కాపాడేందుకు ఏర్పాటు చేసిన ఓటింగ్ కంపార్ట్‌మెంట్లు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించడం వంటి అంశాలను గమనించాలని కలెక్టర్ సూచించారు. ప్రిసైడింగ్ అధికారి తన విధులను నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారా లేదా అన్నది పరిశీలించడమే మైక్రో అబ్జర్వర్ల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి విధుల నిర్వహణను గమనిస్తూ, అవసరమైన సందర్భాల్లో నిబంధనల ప్రకారం తగిన సూచనలు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన అంశాలను పూర్తిగా చదివి, అందులోని మార్గదర్శకాలను స్పష్టంగా అర్థం చేసుకున్న తర్వాతే విధులకు హాజరు కావాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో సీనియర్ సిటిజన్లు, గర్భిణులు, దివ్యాంగులకు నిబంధనల ప్రకారం ప్రాధాన్యత కల్పిస్తున్నారా లేదా గమనించాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్లకు చెరగని సిరా గుర్తు వేయడం, ఓటర్ల రిజిస్టర్లలో అవసరమైన సంతకాలు తీసుకోవడం, బ్యాలెట్ పేపర్ల పంపిణీ, ఓటింగ్ ప్రక్రియ నిర్దేశిత విధానంలో జరుగుతున్నాయా లేదా పరిశీలించాలన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉన్నప్పటికీ ఓటరు స్లిప్ లేదనే కారణంతో మాత్రమే ఓటు హక్కును నిరాకరించకూడదని, ఎన్నికల సంఘం నిర్దేశించిన చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాల్లో ఒకదానిని సమర్పించినప్పుడు నిబంధనల ప్రకారం ఓటు వేసేందుకు అనుమతించాలని పేర్కొన్నారు. అంధులు, ఇతర ప్రత్యేక పరిస్థితుల్లో ఓటు వేసే వారికి సంబంధించిన విధానాలను కూడా ఎన్నికల సామగ్రిలోని మార్గదర్శకాల ప్రకారం పాటించేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి మీడియా ప్రతినిధుల ప్రవేశం కూడా ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, ఈ విషయంలో ప్రిసైడింగ్ అధికారి నిర్దేశిత విధానాన్ని అనుసరిస్తున్నారా లేదా గమనించాలని సూచించారు. పోలింగ్ ముగిసే సమయానికి ముందే క్యూలో ఉన్న ఓటర్లందరికీ నిబంధనల ప్రకారం టోకెన్లు జారీ చేసి, వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించే విధానాన్ని సక్రమంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కొత్తగా ఓటర్లను క్యూలోకి అనుమతించే విషయంలో ఎన్నికల నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ పేపర్ల లెక్కలు, పేపర్ సీల్ ఖాతా, ప్రిసైడింగ్ అధికారి డైరీ తదితర రికార్డులను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించారా లేదా అన్నది మైక్రో అబ్జర్వర్లు ప్రత్యేకంగా పరిశీలించాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో జరిగిన ముఖ్యమైన సంఘటనలను ప్రిసైడింగ్ అధికారి డైరీలో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా లేదా గమనించాలన్నారు. బ్యాలెట్ పేపర్లతో పాటు స్ట్రాంగ్ రూమ్‌కు చేరే ఎన్నికల రికార్డుల్లో ప్రిసైడింగ్ అధికారి డైరీ, పేపర్ సీల్ ఖాతా వంటి పత్రాలు అత్యంత కీలకమని తెలిపారు. భవిష్యత్తులో ఏవైనా ఫిర్యాదులు, సందేహాలు లేదా న్యాయపరమైన అంశాలు తలెత్తినప్పుడు ఈ రికార్డులే ఆధారాలుగా ఉపయోగపడతాయని, అందువల్ల వాటి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పేపర్ల సీలింగ్, లెక్కల నమోదు, ఇతర పోలింగ్ సామగ్రి అప్పగింత వంటి ప్రక్రియలన్నీ నిబంధనల ప్రకారం పూర్తయ్యాయా లేదా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా నివేదిక రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో చిన్నచిన్న సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, అలాంటి సందర్భాల్లో సంయమనంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఏదైనా ఫిర్యాదు వచ్చినప్పుడు వాస్తవాలను నిర్ధారించకుండా నిర్ణయానికి రావద్దని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు ప్రయత్నించాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ఎవరితోనూ వాదనలకు దిగకుండా, సానుకూలంగా, మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. పరిష్కరించలేని సమస్యలు ఎదురైతే సంబంధిత నోడల్ అధికారి, సాధారణ పరిశీలకుడు లేదా జిల్లా ఎన్నికల అధికారికి వెంటనే సమాచారం అందించాలని స్పష్టం చేశారు. నిర్ధారణ కాని సమాచారాన్ని అనవసరంగా ఇతరులకు పంపడం, ప్రచారం చేయడం ద్వారా గందరగోళం సృష్టించకూడదన్నారు.

**విధులపై స్పష్టత ఉండాలి** మైక్రో అబ్జర్వర్లకు అందించిన శిక్షణ సమాచారం లో విధులు, బాధ్యతలు, ఎన్నికల సమయంలో గమనించాల్సిన అంశాలు ఉన్నాయని, వాటిపై పూర్తిగా అధ్యయనం చేసి స్పష్టత తెచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని కూడా పరిశీలించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు తమకు అప్పగించిన బాధ్యతలను నిష్పక్షపాతంగా, అప్రమత్తతతో నిర్వర్తించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసింహా రెడ్డి, సి.పి. వో భారతి, ఎల్.డి.ఎం పి. మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ ఏర్పాటు....






## పోలీసుల విధులు, ఆయుధాలు, బాధ్యతలు పై విద్యార్థులకు అవగాహన......

**నంద్యాల క్రైం, అక్టోబర్24(నంది పత్రిక):–** పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు ఏఆర్ అడిషనల్ ఎస్పీ చిన్నికృష్ణ ఆద్వర్యంలో పోలీసు ఆయుధాల ప్రదర్శన (ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్) ను ప్రారంబించడం జరిగింది. అనంతరం పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, పరికరాలు, సాంకేతిక సాధనలను గురించి అడిషనల్ ఎస్పీ మరియు పోలీసు అదికారులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరులను స్మరించుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్ర నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు అందరూ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.

**ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు....** ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలో పోలీసులు వాడే 410 డీపీ మస్కట్,7.62 ఎంఎం బోల్ట్ యాక్షన్ రైఫెల్,7.62 ఎంఎంఎస్ ఎల్ ఆర్, 7.62 ఎం ఎం ఏకే 47 రైఫెల్ 9 ఎం ఎం కార్బన్ ,9 ఎం ఎం పిస్టల్ వి ల్ పిస్టల్ 16 ఎం ఎం పీపీటీ ,ఫెడరల్ గ్యాస్ గన్, టియర్ స్మోక్ గ్రనేడ్స్ ,టియర్ స్మోక్ షెల్ , 303 రఫీల్, 380 రివాల్వర్,ఫైబర్ లాఠీ,హెల్మెట్,స్టోన్ గార్డ్,బాడీ ప్రొటెక్టోర్,పోలీసు వయర్ లెస్ కమ్యూనికేషన్,హాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టోర్,డీప్ సర్చ్ మెటల్ డిటెక్టోర్, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టోర్ మొదలగు పరికరాలు అవి పనిచేయు విధానం గురించి పోలీసులు విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఫింగర్ ప్రింట్,సైబర్ క్రైమ్,ఈగల్ టీమ్ బృందాలతో ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మీరు విన్న వాటిని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దని,నేరాలకు మరియు నేరసాలకు పాల్పడే వ్యక్తులకు దూరంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

**పోలీసు జాగిలాలు " హనీ మరియు డయానా"**

మత్తుపదార్థాలు,పేలుడు పదార్థాలు ఏవిదంగా గుర్తిస్తాయో మరియు హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నిందితులను గుర్తించడం మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు.

# మహానంది మండలంలో ముగిసిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ

## 72 మంది గాను 55 మంది అభ్యర్థులు అర్హత

## ఈనెల 27న నామినేషన్ల ఉపసంహరణ

**మహానంది అక్టోబర్ 24 (నంది పత్రిక):–** మహానంది మండల ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పూర్తయింది.మండలంలోని మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలకు గాను దాఖలైన 72 నామినేషన్లలో 55 నామినేషన్లు ఎన్నికల పోటీకి అర్హత సాధించినట్లు ఎన్నికల అధికారి ఎస్. అబ్దుల్ రహిమాన్ తెలిపారు. మిగిలిన 17 నామినేషన్లు డబల్ ఎంట్రీలు (ఒకే అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు వేయడం) కావడం వల్ల వాటిని పక్కన పెట్టామని, అయితే నామినేషన్ వేసిన అభ్యర్థులందరూ సాంకేతికంగా పోటీకి అర్హత సాధించారన్నారు.పార్టీల వారీగా అర్హత సాధించిన అభ్యర్థుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

టీడీపీ : 23 నామినేషన్లు ,
వైసీపీ : 20 నామినేషన్లు ,
జనసేన : 10 నామినేషన్లు ,
సీపీఐ : 01 నామినేషన్ ,
బీజేపీ : 01 నామినేషన్



ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 27వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఉపసంహరణ గడువు ముగిసిన వెంటనే పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను అధికారికంగా విడుదల చేస్తామన్నారు. ఈ నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తహశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌలా తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి,ఎస్ ఐ శివాంజల్ ఆధ్వర్యంలో అదనపు పోలీసు బలగాలతో ప్రటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# ఎన్నికల విధులపై మైక్రో అబ్జర్వర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలి



**తిరుపతి బ్యూరో చీప్, అక్టోబరు 24: నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించనున్న రెండవ సాధారణ ఎన్నికలు2026ను పురస్కరించుకుని మైక్రో అబ్జర్వర్లకు తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియం నందు శనివారం జరిగిన ప్రత్యేక శిక్షణ తరగతులకు సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణలతో కలసి ఎన్నికల అబ్జర్వర్ ఎం. వరప్రసాద్ ఎన్నికల విధులు, బాధ్యతలు, పోలింగ్ ప్రక్రియలో పాటించాల్సిన నిబంధనలపై సవివరంగా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఎన్నికల కమిషన్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు.

**శిక్షణలో వివరించిన ముఖ్యాంశాలు:** పోలింగ్ ఏజెంట్ల నియమాలు: పోలింగ్ కేంద్రంలో ఒకే అభ్యర్థికి చెందిన ఒకరి కంటే ఎక్కువ మంది ఏజెంట్లు ఒకేసారి ఉండకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ఏజెంట్ల ప్రవర్తనను నిశితంగా పరిశీలించాలని సూచించారు.బ్యాలెట్ బాక్సుల సిద్ధం ప్రక్రియ: పోలింగ్ ప్రారంభానికి ముందు ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్ బాక్స్ ఖాళీగా ఉందని పోలింగ్ ఏజెంట్లకు చూపించిన అనంతరం నిబంధనల ప్రకారం సీల్ చేయాలని వివరించారు.. సీరియల్ నంబర్ల నమోదు: బ్యాలెట్ బాక్సులు, గ్రీన్ పేపర్ సీల్‌ల సీరియల్ నంబర్లను పోలింగ్ ఏజెంట్లు నమోదు చేసుకునేందుకు నిబంధనల మేరకు అవకాశం కల్పించాలని తెలిపారు.ఓటరు జాబితా పరిశీలన: మార్క్ చేసిన ఓటరు జాబితా ప్రతిని అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లకు నిబంధనల ప్రకారం చూపించే విధానంపై అవగాహన కల్పించారు. భద్రతా నిబంధనలు: చెల్లుబాటు అయ్యే ప్రవేశ అనుమతి పత్రం (ఎంట్రీ పాస్) లేని అనధికార వ్యక్తులను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, పోలింగ్ కేంద్రాల్లో క్రమశిక్షణ, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తూ, ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అధికారులు మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.



# చెప్పాం... చేస్తున్నాం

## మేయర్ అభ్యర్థి మరియు 48,49 వార్డు టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించండి

## పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

## ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితా రెడ్డి ఆదేశాల మేరకు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్లూరు మండలం 49వ వార్డు – ఎల్లమ్మ గుడి దగ్గర, బీడీ వర్కర్స్ కాలనీ ఏరియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, కూటమి ప్రభుత్వ విజయాలను తెలియజేయడం జరిగింది.తెలుగుదేశం పార్టీ కర్నూలు మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూష ని, మరియు 49వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి బి. శివపార్వతి ని, 48వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి సుతారు రాఘవేంద్ర ని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి జనార్ధన్ ఆచారి, క్లస్టర్ కో–కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్, తెలుగుయువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, టీడీపీ సీనియర్ కార్యకర్తలు శాలుమయ్య, రామకృష్ణ, మహ్మద్ అలీ, పర్ష, ఇమ్మానియేల్ అయ్యన్న, లక్ష్మి నారాయణ, శివతేజ, తలారి శివ, మధు, నాగమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# వెలుగోడులో 59 నామినేషన్లకు ఆమోదం

## 52 మంది అభ్యర్థుల నామినేషన్లు అంగీకారం..

## ఒక నామినేషన్ తిరస్కరణ

**వెలుగోడు, అక్టోబర్ 24 (నంది పత్రిక):**వెలుగోడు మండలంలో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శనివారం ముగిసింది. మండల పరిధిలోని వివిధ ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 60 నామినేషన్లు దాఖలు కాగా, ఎన్నికల అధికారుల పరిశీలన అనంతరం 59 నామినేషన్లను ఆమోదించారు. ఒక నామినేషన్‌ను తిరస్కరించారు. వివిధ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు .నామినేషనస్వీకరణ గడువు ముగియడంతో ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు శనివారం నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థులు సమర్పించిన ధ్రువపత్రంఇతర వివరాలను తనిఖీ చేసి అర్హతలను నిర్ధారించారు.ఈ ప్రక్రియలో 52 మంది అభ్యర్థులకు 59 మంది నామినేషన్లు ఆమోదం పొందగా , ఒక నామినేషన్ తిరస్కరణకు గురైంది. దీంతో ఎంపీటీసీ ఎన్నికల పోటీపై ఆయా గ్రామాల్లో రాజకీయ ఆసక్తి నెలకొంది. నామినేషన్ల పరిశీలన పూర్తికావడంతో అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాలకు పదును పెట్టే పనిలో నిమగ్నమయ్యే అవకాశం ఉంది.జరిగే నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం బరిలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత రానుంది. దీంతో వెలుగోడు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల సందడి మరింత పెరగనుంది.

## జెడ్పీటీసీ అభ్యర్థుల నామినేషన్లన్నీ ఆమోదం.

**వెలుగోడు, అక్టోబర్ 24 (నంది పత్రిక):**వెలుగోడు మండల జెడ్పీటీసీ స్థానానికి దాఖలైన అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన శనివారం ముగిసింది. నంద్యాల డిగ్రీ కళాశాల ఆడిటోరియం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిర్వహించిన పరిశీలనలో దాఖలైన ప్రతిపాదనలన్నీ ఆమోదం పొందినట్లు తెలిసింది.జెడ్పీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ బి . రమణారెడ్డి, భారతీయ జనతా పార్టీ తరపున బుడ్డా శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరపున ఎస్. అక్బర్ షాహెబ్, భారత చైతన్య యువజన పార్టీ తరపున సీనియర్ జర్నలిస్ట్ ఎస్. రఘు రాముడు యాదవ్ బరిలో ఉన్నారు. వీరితో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు కూడా పోటీలో ఉన్నారు. నామినేషన్ల పరిశీలనలో అన్ని నామినేషన్లు ఆమోదం పొందడంతో అభ్యర్థులకు ఊరట లభించింది. అయితే నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం ఎంతమంది అభ్యర్థులు నిలుస్తారనే దానిపై స్పష్టత రానుంది. దీంతో వెలుగోడు మండలంలో జెడ్పీటీసీ ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ సెంటర్

- కర్నూలు నగరపాలక సంస్థ ఓటరు జాబితాలో పేరుండి, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికీ అవకాశం
- అక్టోబర్ 27న దామోదరం సంజీవయ్య మెమోరియల్ పాఠశాలలో ఏర్పాటు
- పోలింగ్ సిబ్బంది, పోలీసులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం
- మున్సిపల్ ఓటరు జాబితాలోని వివరాలు, ఎన్నికల విధుల ఉత్తర్వులు తప్పనిసరి
- అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల కోసం రూపొందించిన ఓటరు జాబితాలో పేరుండి, కర్నూలుతో పాటు ఇతర ప్రాంతాల్లో ఎన్నికల విధులు నిర్వహించే అర్హులైన ఉద్యోగులు, పోలీసు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఈ నెల 27వ తేదీన ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పాత కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న దామోదరం సంజీవయ్య మెమోరియల్ పాఠశాలలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అర్హులైన పోలింగ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని చల్లా ఓబులేసు తెలిపారు. ఫెసిలిటేషన్ సెంటర్‌కు వచ్చే సిబ్బంది కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల ఓటరు జాబితాలో తమ పేరుకు సంబంధించిన వివరాలు, ఎన్నికల విధులు కేటాయించినట్లు సంబంధిత అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. కేంద్రంలో గెజిటెడ్ అధికారుల ద్వారా అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేసి, అర్హులైన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించనున్నట్లు వివరించారు.ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.నవంబర్ 1న పోలింగ్.. నవంబర్ 3న ఓట్ల లెక్కింపు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నవంబర్ 1వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నగరపాలక సంస్థ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో వార్డుల పునర్విభజన అనంతరం 68 వార్డులు ఉన్నాయని, మొత్తం 4,79,861 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 487 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నవంబర్ 3వ తేదీన అథెనా స్కూల్‌లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 25వ తేదీన ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేయనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా తమ బాధ్యతలను నిర్వర్తించాలని, విధుల నుంచి ఎవరికీ అనుమతి లేకుండా మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు. కర్నూలు నగరపాలక సంస్థ ఓటరు జాబితాలో పేరుండి, ఎన్నికల విధుల కారణంగా తమ ప్రాంతంలో ఓటు వేయలేని అర్హులైన సిబ్బంది ఈ నెల 27వ తేదీన ఏర్పాటు చేసే ఫెసిలిటేషన్ సెంటర్‌ను వినియోగించుకుని, నిబంధనల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు.



# శింగనమల టీడీపీ నాయకులతో ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి సమావేశం

## పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ



**అనంతపురం నంది పత్రిక, అక్టోబర్ 24:** అనంతపురం జిల్లాలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శింగనమల నియోజకవర్గ టీడీపీ నాయకులతో నియోజకవర్గ పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు.శింగనమల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. పార్టీ అధిష్ఠానం నిర్దేశించిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయడం, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండటం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై నాయకులతో చర్చించారు. పార్టీ విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో శింగనమల నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాల గడ్డపై రగిలిన శిల్పా రవిరెడ్డి..





## పురపాలికలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం తథ్యం!

## "దగాకోరు కూటమి మోసాలను నమ్మి మరోసారి మోసపోకండి.. నంద్యాల అభివృద్ధి మనందరి బాధ్యత!" మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి..

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 24 ( నంది పత్రిక )** మున్సిపల్ ఎన్నికల రణభేరి హోరాహోరీగా శిల్పా రవిరెడ్డి ప్రచారంరాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి తారాస్థాయికి చేరిన వేళ... నంద్యాల పురపాలక సంఘం చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించేందుకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి రణభేరి మోగించారు. పట్టణంలోని పలు వార్డుల్లో హోరాహోరీగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, కూటమి ప్రభుత్వ మోసాలపై నిప్పులు చెరిగారు. నంద్యాల గడ్డపై మరోసారి వైఎస్సార్‌సీపీ జెండాను అత్యుత్సాహంతో రెపరెపలాడిస్తామని ఉద్వేగంగా ప్రకటించారు. పోరుబాటలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు...పట్టణంలోని 32,34,38,39 వార్డుల్లో శిల్పా రవిరెడ్డి విస్తృతంగా పర్యటించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి ఓటర్లను అభ్యర్థించారు. 32వ వార్డు అభ్యర్థి:వై రోజమ్మ, 34వ వార్డు అభ్యర్థి పోలూరు లక్ష్మీదేవి, 38 వ వార్డు అభ్యర్థి మేష చంద్రశేఖర్ ,39వ వార్డు అభ్యర్థి: ముత్యాల విజయలక్ష్మి మరియు చైర్మన్ అభ్యర్థి: అమీర్ బాష (దాల్మిల్ అమీర్) ఈ అభ్యర్థులందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించి, నంద్యాల పురపాలికలో వైఎస్సార్‌సీపీ పతాకాన్ని సగర్వంగా ఎగరేయాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంపై ఉగ్రరూపం దాల్చిన శిల్పా రవిరెడ్డి...ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన శిల్పా రవిరెడ్డి, కూటమి నేతల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో నేరుగా ప్రజల వద్దకు 'గడపగడపకు' వెళ్లాం. ప్రజల కష్టాలను, సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కరించాం. కానీ నేడు 'ఇంటింటికి తెలుగుదేశం' అంటున్న ఈ పాలకుల నాయకులు ఎప్పుడైనా మీ ఇంటి ముంగిటికి వచ్చారా?" అంటూ సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో అమలు సాధ్యంకాని వాగ్దానాలు ఇచ్చి, 'సూపర్ సిక్స్' అంటూ ఆకాశానికి నిచ్చెనలు వేసి... అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచారని, నమ్మించి గొంతు కోశారని తీవ్రంగా మండిపడ్డారు. సేవా కార్యక్రమాల అడ్డుకోవడంపై భావోద్వేగంతో...శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు, ప్రజలకు అందుతున్న సేవలను అడ్డుకోవడానికి కొందరు కుట్రలు పన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అండగా నిలవకుండా తమ సేవలను అడ్డుకున్న వైనాన్ని ప్రజలకు కళ్లకు కట్టినట్లు వివరిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల గుండెల్లో నిలిచిన తనను, ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు.నంద్యాల సమగ్రాభివృద్ధి కేవలం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని, ప్రజలందరూ అప్రమత్తమై మోసపూరిత కూటమి మాటలను నమ్మవద్దని కోరారు. అభివృద్ధికి పట్టం కట్టేలా, పేదల సంక్షేమాన్ని కాపాడేలా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు నంద్యాల గడ్డపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.





# చెప్పిన మాట నిలబెట్టుకోండి సి.ఐ లేదంటే న్యాయ పోరాటం చేస్తాం

### ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి




**కర్నూల్ సిటీ నంది పత్రిక** చెప్పిన మాట నిలబెట్టుకోండీ సి.ఐ అంటూ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. కర్నూలు నందలి మద్దూరు నగర్ లో గల మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలు సమస్యల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరును ఎండగడుతూ బాధితుల పక్షాన నిలబడి త్వరితగతిన న్యాయం అందించేలా చర్యలు చేపట్టాలని ఆమె జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ను కోరారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన నాయకంటి సునీత తన సొంత అన్న పోకూరి సురేష్ చేసిన ఆర్థిక మోసానికి బలై అప్పులపాలైన ఆమె భర్త ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పట్ల స్పందించిన ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ఆమె కుటుంబానికి మద్దతుగా నిలబడింది అని ఆమె తెలిపారు. ఆ క్రమంలోనే సునీత ఎమ్మిగనూరు టౌన్ రాఘవేంద్ర నగర్ లోని తన అన్న ఇంటి ముందు చేసిన న్యాయ పోరాటానికి మహిళా ఐక్య వేదిక అండగా నిలిచిన విషయం అందరికీ తెలిసినదే అని ఆమె అన్నారు. అయితే సునీత న్యాయ పోరాటానికి స్పందించని ఎమ్మిగనూరు పట్టణ సి.ఐ మోసం చేసిన పోకూరి సురేష్ కుటుంబ సభ్యుల తరఫున సమస్యను పరిష్కరించడానికి నాతో ఫోన్లో మాట్లాడుతూ వారం రోజులు గడువు ఇవ్వమని, పోకూరి సురేష్ మరియు అతని కుటుంబ సభ్యులను పిలిపించి మాట్లాడతానని నాకు మాట ఇచ్చారు. సి.ఐ చెప్పిన మాట మీద నమ్మకంతో నాయకంటి సునీత తన న్యాయ పోరాటాన్ని తాత్కాలికంగా విరమించడం జరిగింది అని పట్నం రాజేశ్వరి తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణ సి.ఐ ని వారం రోజుల తర్వాత సమస్య పరిష్కారం కోసం మహిళా ఐక్య వేదిక కలువగా ఈ రోజు రేపు అంటూ కాలయాపన చేయడం పట్ల పట్నం రాజేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన సి.ఐ కాలయాపన చేయకుండా ప్రజలను ఆర్థికంగా మోసం చేసిన పోకూరి సురేష్ మోసాలను అరికట్టి బాధితులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళా ఐక్య వేదిక బాధితుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని ఆమె అన్నారు.

# చిన్నారుల ప్రాణ రక్షణలో అత్యవసర-అధునాతన వైద్య నైపుణ్యాలదే కీలక పాత్ర... అడిషనల్ డిఎమ్ఈ & మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** "కేఎంసీ లో పీడియాట్రిక్ వైద్యులకు అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ స్కిల్స్ పై (ఏ యల్ యస్ )శిక్షణ పిల్లల్లో తలెత్తే అత్యవసర వైద్య పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని, వారి ప్రాణాలను కాపాడటంలో పీడియాట్రిక్ వైద్యులకు అధునాతన వైద్య నైపుణ్యాలు ఎంతో అవసరమని అదనపు డీఎంఈ, కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ పేర్కొన్నారు. శనివారం కర్నూల్ మెడికల్ కాలేజీ యందు స్కిల్ డెవలపెంట్ ల్యాబ్ యందు కేయంసి పీడియాట్రిక్ డిపార్ట్మెంట్ మరియు ఐఏపి లు కలిసి పీడియాట్రిక్ వైద్యులకు పీజీలకు నిర్వహిస్తున్న రెండు రోజుల "పిడియాట్రిక్ అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ స్కిల్స్" పై శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజీలో స్కిల్స్ డెవలప్మెంట్, వైద్య పరిశోధనలకు, ఇన్నోవేషన్లకు పూర్తి సహకారం అందిస్తామని ఆమె తెలిపారు. అడిషనల్ డిఎమ్ఈ హాస్పిటల్ సూపరెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హాస్పిటల్ లో పీడియాట్రిక్ విభాగానికి నాలుగైదు జిల్లాల నుంచి పిడియాట్రిక్ అత్యవసర కేసులు వస్తుంటాయని కావున ఈ శిక్షణ పీడియాట్రిక్ వైద్యులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పీడియాట్రిక్ విభాగాధిపతి డాక్టర్ సుహాసిని మాట్లాడుతూ ఈ శిక్షణకు కర్నూలు,విశ్వ భారతి, శాంతిరాం, కిమ్స్, కడప రిమ్స్, చిత్తూర్ అపోలో మెడికల్ కాలేజీల నుంచి పీడియాట్రిక్ వైద్యులు హాజరయ్యారని శిక్షకులుగా ప్రముఖ పీడియాట్రిక్ వైద్యులు యశోద నుంచి డాక్టర్ సురేష్, సీనియర్ వైద్యులు డాక్టర్ సుధాకర్ డాక్టర్ రఫీక్ అహ్మద్, రెయిన్బో నుంచి డా. రాంప్రసాద్, ఐఏపి నుండి డా. ప్రకాశ్,డా. విజయ్ ఆనంద్ బాబు,డా. రత్నాకర్ లు ముఖ్య అంశాలపై శిక్షణ అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడియాట్రిక్ విభాగాధిపతి డాక్టర్ సుహాసిని, అనస్థీయా ప్రొఫెసర్ డాక్టర్ రామ్ శివ నాయక్, వివిధ కాలేజీల పీడియాట్రిక్ వైద్యులు పీజీ వైద్యులు అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలను ఓటు ద్వారా ఎండగడదాం

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటు ద్వారా ఓడించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రామాంజనేయులు, ఓటర్లకు పిలుపునిచ్చారు శనివారం నాడు 27వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి పి రామకృష్ణారెడ్డి కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గణేష్ నగర్ 1, నాగిరెడ్డి రెవిన్యూ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కె రామాంజనేయులు మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడే సిపిఐ అభ్యర్థులను కార్పొరేటర్లుగా గెలిపిస్తే కర్నూల్ నగరంలో తిష్ట వేసిన అనేక సమస్యల పైన ముఖ్యంగా తాగునీటి సమస్య పైన అదేవిధంగా నగర యువతకు ఉపాధి కల్పన కోసం కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ పోరాడి సాధిస్తారని ఆయన తెలిపారు, కర్నూల్ లో ముఖ్యంగా కూటమి నాయకులు వామపక్ష పార్టీ అభ్యర్థులతో పాటు ప్రతిపక్ష పార్టీలను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటూ ప్రజాస్వామ్యాన్ని ఖున్ని చేస్తున్నారని, అధికార, ధన బలాన్ని ఉపయోగించి కూటమిపాలకులు కర్నూల్ కార్పొరేషన్ కైవసం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని అదే జరిగితే కర్నూలు నగర అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంటుందని కావున కర్నూల్ నగర ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కూటమి ప్రభుత్వ దౌర్జన్యాలను, అసమర్థ పాలనను ఎండగట్టాలంటే వామపక్ష పార్టీల నాయకులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ ప్రచార కార్యక్రమంలో 27వ వార్డు అభ్యర్థి పి రామకృష్ణారెడ్డి, నగర కార్యవర్గ సభ్యులు భద్ర కుమారు, వెంకటేష్, 17వ వార్డులో అభ్యర్థి ఎస్ గెడ్డమ్మతోపాటు నగర కార్యవర్గ సభ్యులు సురేష్, బిషన్న, భారతి, 21వ వార్డులోని సిపిఐ అభ్యర్థి చింతల పెద్ద రామాంజలి గెలిపించాలని చాణిక్యపురి కాలనీ, సంజయ్ గాంధీ నగర్ లో అభ్యర్థితో పాటు సిపిఐ నగర సహాయ కార్యదర్శి సి మహేష్, డి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు అశోకు ప్రచారం నిర్వహించారు 51 వ వార్డు అభ్యర్థి గొల్ల శ్రీకాంత్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పులిపాటి నగర్, విజయలక్ష్మి నగర్, సంతోష్ నగర్ కాలనీలో అభ్యర్థి శ్రీకాంత్ తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, అన్వర్ ప్రచారం నిర్వహించారు సిపిఐ అభ్యర్థులు పోటీ చేసిన నాలుగు వార్డులలో ప్రచార కార్యక్రమంలో సిపిఐ శ్రేణులు ప్రజానాట్యమండలి కళాకారులు చురుగ్గా పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు



# గూడూరు పట్టణంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి దయాకర్ రెడ్డి పర్యటన

### మున్సిపల్ ఎన్నికలపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు పట్టణంలో స్థానిక మున్సిపల్ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి శనివారం పర్యటించారు.ఈ సందర్భంగా గూడూరు పట్టణంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానం, ఎన్నికల నిర్వహణలో నాయకులు, కార్యకర్తలు పోషించాల్సిన పాత్ర తదితర అంశాలపై పలు సూచనలు, సలహాలు అందించారు.అనంతరం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి గూడూరు పట్టణంలోని అయోధ్య నగర్‌లో నెలకొల్పిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చంద్రమౌళి , రామస్వామి ,వేల్పుల గోపాల్ , దమాం సురేష్, గూడూరు పట్టణ అధ్యక్షులు బోజుగు రామాంజనేయులు, గోరంట్ల, మల్లేష్ నాయుడు,గజేంద్ర గోపాల్,మోహన్ రెడ్డి,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 46 వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## కార్పొరేటర్ అభ్యర్థి ఎరుకలి మద్దిలేటి ప్రచార జోరు

**కర్నూలు సిటీ నంది పత్రిక** కల్లూరు అర్బన్ 46వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని వైయస్సార్సీపి కార్పొరేటర్ అభ్యర్థి ఎరుకలి మద్దిలేటి అన్నారు. వార్డులోని ప్రతి ఇంటికీ అండగా నిలబడి ముందుంటానని ఇంటింటి ఎన్నికల ప్రచారాన్నీ శనివారం కొనసాగించారు. స్థానిక నాయకులు, శ్రేణులతో కలిసి గడపగడపకూ వెళ్లిన ఎరుకలి మద్దిలేటికి ప్రజలు నీరాజనం పలుకుతూ మా ఓటు మీకే అని స్పష్టంగా చెప్పారు ఈ సందర్భంగా విలేకరులతో ఎరుకలి మద్దిలేటి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో నిరంతరం ప్రజాసేవలోనే కొనసాగుతున్నానని గుర్తుచేశారు. వైసిపి నాయకులు రాంబాబు, జానకమ్మ మాట్లాడుతూ వార్డులో దీర్ఘకాలంగా వేధిస్తున్న తాగునీటి ఎద్దడి, అస్తవ్యస్తమైన డ్రైనేజీలు, గుంతల రోడ్లు, విద్యుత్ దీపాల సమస్యలను గెలిచిన తక్షణమే యుద్ధప్రాతిపదికన పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. స్థానిక సమస్యలపై అవగాహన లేని వారికి అవకాశం ఇవ్వవద్దని అన్నారు. ప్రజల కష్టాలను తీరుస్తామని,



ప్రజల కన్నీళ్లు తుడవడమే వైఎస్సార్‌సీపీ నైజమని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధి ప్రతి గడపకూ చేరాయని స్పష్టం చేశారు. కాటసాని ఆశీస్సులతో, వార్డు ప్రజల నమ్మకంతో 46వ వార్డును అభివృద్ధి పథంలో నడిపించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజాసేవకు పట్టం కడుతూ 'ఫ్యాన్' గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి చారిత్రాత్మక మెజారిటీతో ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రాంబాబు, పుల్లన్న, జానకమ్మ, అంజనమ్మ, మల్లేశ్వర్ రెడ్డి, కిషోర్, ప్రభాకర్, వాల్మీకి నాయుడు, కాశి, రహమతుల్లా శీను పార్టీ శ్రేణులు, కాటసాని అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

### 8, 9, 10, 11 వార్డుల్లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి విస్తృత ప్రచారం



**డోన్ నంది పత్రిక, అక్టోబర్ 24:** డోన్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. శనివారం డోన్ పట్టణంలోని 8, 9, 10, 11 వార్డుల్లో పర్యటిస్తూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ పార్టీ అభ్యర్థులను పరిచయం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను పేరుపేరునా అభ్యర్థించారు. ఈ సందర్భంగా బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ డోన్ పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా పట్టణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి వార్డులోనూ ప్రజల మద్దతుతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బోయ చైతన్యతో పాటు 8, 9, 10, 11 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు బుర్రు రమాదేవి, ఫారెస్ట్ మౌలాలి, వడ్డే నాగరాజు, సప్త శైల రాజేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఆయా వార్డుల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

## టీడీపీలో చేరిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కేశవరెడ్డి కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి ఎన్‌ఎండి ఫరూక్, యువనేత ఫయాజ్



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 24 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణ పరిధిలోని 36 వ వార్డు సాయిబాబా నగర్ కు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కేశవరెడ్డి తన అనుచరులతో కలిసి శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. 36వ వార్డు టీడీపీ ఇంచార్జి వేద సాయినాథ్, 35వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి బాబుల్లా సమక్షంలో స్థానిక నంద్యాల మంత్రిగారి క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర మంత్రి ఎన్‌ఎండి ఫరూక్, టీడీపీ యువ నాయకుడు ఎన్‌ఎండి ఫయాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పార్టీలోకి చేరిన కేశవరెడ్డి, వారి అనుచరులకు మంత్రి ఫరూక్, ఫయాజ్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకు సముచిత గౌరవం లభిస్తుందని తెలిపారు . వార్డుల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాతరెడ్డి తులసిరెడ్డి, కొట్టాల శివ నాగిరెడ్డి, తులసిశ్వర్ రెడ్డి, దూదేకుల దస్తగిరి మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో ఉంటాను ఆదరించండి, గెలిపించండి

### 35 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి బేతం శ్వేత ఇంటింటి ప్రచారం



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూల్ కార్పొరేషన్ పరిధిలోని 35 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా టిడిపి నుంచి పోటీ చేస్తున్నానని అందరికీ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ అభ్యర్థి బేతం శ్వేత ఓటర్లను కోరారు. శనివారం 35 వ వార్డులోని మయూరి హోమ్ కృష్ణానగర్ సర్వేపల్లి స్కూల్ ప్రాంతాలలో బేతం శ్వేతను కార్పొరేటర్ గా గెలిపించాలని కోరుతూ టిడిపి నాయకులు చరణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చరణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా ప్రజా సేవలో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు నడుస్తుందని, కర్నూలు మేయర్ గా విజయ ప్రత్యూషను, 35 వ వార్డు కార్పొరేటర్ గా బేతమ్ శ్వేతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కర్నూల్ కార్పొరేషన్ పై టిడిపి జెండా ఎగరవేసి త్రిబుల్ ఇంజన్ సర్కార్తో అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందన్నారు. అభ్యర్థి బేతం శ్వేత మాట్లాడుతూ కార్పొరేటర్ గా సీటు ఇచ్చిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికలలో 50 శాతం సీట్లు మహిళలకు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. ఉన్నత విద్యలు చదువుకున్న తనకు ప్రజలందరూ ఓట్లు వేసి కార్పొరేటర్గా గెలిపించాలని ఓటర్లను కోరారు ఈ విజయాన్ని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి, సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డికి బహుమతిగా అందజేస్తామనీ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# చెప్పాం చేస్తున్నాం

### మేయర్ మరియు 48 49 వార్డు అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

### ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితా రెడ్డి ఆదేశాల మేరకు ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో శనివారం కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్లూరు మండలం 49వ వార్డు శాంతినగర్ ఏరియాలో టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజలకు తెలియజేస్తున్న నాయకులు తెలుగుదేశం పార్టీ కర్నూలు మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూష ని, మరియు 49వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి బి. శివపార్వతి ని, 48 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి సుతారు రాఘవేంద్ర ని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కో కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్, టీడీపీ సీనియర్ కార్యకర్తలు, రామక్రిష్ణ ,శివతేజ, కరెంటు వెంకటేష్, తలారి శివ, మధు, పెయింటర్ బుజ్జి, ఎన్టీఆర్ నగర్ వెంకటేష్ గౌడ్, పాల్గొన్నారు.

## ఎంఎల్ఎ కోట్ల తనయుడు యువ నాయకుడు కోట్ల రాఘవేంద్రా రెడ్డి బేతంచెర్ల కు రాక.



**బేతంచెర్ల అక్టోబర్ 24 ( నంది పత్రిక ).** బేతంచెర్ల నగర పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కోట్ల రాఘవేంద్రా రెడ్డి రేపు అనగా 25-10-2026 న ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు బేతంచెర్ల నగర పంచాయతీలోని 14, 15, వార్డులలో ( సంజీవనగర్) ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.కావున తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరై ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి చేస్తున్నామని తెలుగు దేశం పార్టీ కార్యాలయం బేతంచెర్లవారు శనివారం ప్రకటన ద్వారా తెలిపారు.

## కూటమి అభ్యర్థుల విజయంతోనే కర్నూలు నగరం అభివృద్ధి

### 47వ వార్డు కార్పొరేటర్ గా రెడ్డి గారి తిరుమలేశ్వర్ రెడ్డిని గెలిపించండి

### కూటమి నాయకులు గాజుల రంగయ్య, శేఖర్



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూల్ నగర కార్పొరేషన్ లో కూటమి అభ్యర్థుల విజయంతోనే నగరాభివృద్ధి మరింత వేగవంతంగా జరుగుతుందని కూటమి నాయకులు టిడిపి శేఖర్ జనసేన గాజుల రంగయ్య అన్నారు. శనివారం 47 వ వార్డు లోని పలు కాలనీలలో కార్పొరేటర్ అభ్యర్థి రెడ్డి గారి తిరుమలేశ్వర్ రెడ్డి విజయాన్ని కోరుతూ కూటమి నాయకులు విస్తృత ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేట్ అభ్యర్థి రెడ్డిగారు తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తనకు కార్పొరేటర్ గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి, సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డికి, యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. తనను కార్పొరేటర్ గా గెలిపిస్తే వార్డు కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. కూతమి ప్రభుత్వం వచ్చాక 36, 37 వ వార్డుల క్లస్టర్ ఇన్చార్జిగా పనిచేశానని ఐదు కోట్లకు పైగా నిధులను తీసుకువచ్చి ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి సారధ్యంలో అభివృద్ధి చేశామన్నారు. ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని అన్నారు కర్నూల్ నగర కార్పొరేషన్ మేయర్ గా బుల్లెద్దుల ప్రత్యూషను, 47 వ వార్డు కార్పొరేటర్ గా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు శేఖర్ ఓబులేసు మాట్లాడుతూ రెడ్డి గారి తిరుమలేశ్వర్ రెడ్డి గెలుపు కోసం కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారానికి తిరుగుతున్నారని ఇలాగే కలిసికట్టుగా పోలింగ్ రోజున ఓటర్లను తీసుకువచ్చి సైకిల్ గుర్తుపై ఓట్లు వేయిస్తామని అన్నారు కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## 36 వ వార్డు కార్పొరేటర్ గా గెలిపించి రెండవసారి అవకాశం ఇవ్వండి

### వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ అభ్యర్థి మిద్దె చిట్టెమ్మ

**కర్నూలు సిటీ నంది పత్రిక** కల్లూరు అర్బన్ 36వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడానికి తనకు మరోసారి కార్పొరేటర్ గా అవకాశం కల్పించాలని వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ అభ్యర్థి మిద్దె చిట్టమ్మ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం కార్పొరేటర్ అభ్యర్థి మిద్దె చిట్టెమ్మ విజయం కోసం వైఎస్ఆర్సిపి నాయకులు వెంకటస్వామి రెడ్డి, పెద్దన్న ఆధ్వర్యంలో స్వామి నగర్ ఓబులయ్య నగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిద్దె చిట్టమ్మ మాట్లాడుతూ గతంలో 31 వ వార్డుగా ఉన్న ఈ ప్రాంతం ప్రస్తుతం 36 వ వార్డుగా మార్పు చెందిందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని గత ఐదేళ్ల జగన్మోహన్రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందిందని అన్నారు. వార్డులోని ప్రతి ఇంటికీ అండగా నిలబడి ఆదుకుంటానని ఇంటింటి ఎన్నికల ప్రచారాన్నీ శనివారం కొనసాగించారు. నాయకులు వెంకటస్వామి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో చిట్టెమ్మకు ప్రజలు నీరాజనం పలుకుతూ మా ఓటు మీకే అని స్పష్టంగా చెబుతున్నారని తెలిపారు అన్నారు కార్యక్రమంలో వైసిపి నాయకులు పార్టీ శ్రేణులు, కాటసాని అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## కర్నూలు నగరంలోని 58వ వార్డులో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జోరు

### మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వెయ్యండి

### కర్నూల్ మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎం.ఏ. హాఫీజ్ ఖాన్ నగరంలోని 58వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా 58వ వార్డు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వి. భాస్కర్ రెడ్డి ని, కర్నూలు మేయర్ అభ్యర్థి యు. సుశీల ని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని హాఫీజ్ ఖాన్ ప్రజలను కోరారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి నగర అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో 58వ వార్డుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరువానలో దుర్గా పేటలో ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి తనయుడు అర్జున్ రెడ్డి.



**బేతంచెర్ల అక్టోబర్ 24 ( నంది పత్రిక ).** ఎపి. ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాధ్ రెడ్డి తనయుడు యువ నాయకుడు బుగ్గన అర్జున్ రెడ్డి బేతంచెర్ల పట్టణం లోని దుర్గాపేటలో జోరువానలో బేతంచెర్ల నగర పంచాయితీ చైర్ పర్సన్ దూదేకుల దస్తగిరిని మరియు 18 వ వార్డు కౌన్సిల్ అభ్యర్థిని భారీ మెజార్టితో గెలిపించాలని దుర్గా పేట ప్రజలను శనివారం వైసిపి శ్రేణులతో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి,చైర్మన్ చలం రెడ్డి, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# కూటమికి ఓటు.. అభివృద్ధికి మద్దతు..

### మంత్రి టీజీ భరత్

### కర్నూలులో మంత్రి టీజీ భరత్ సైకిల్ యాత్ర

### కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు



**కర్నూలు సిటీ నంది పత్రిక** కూటమికి ఓటు వేసి కర్నూలు నగర అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మంత్రి టీజీ భరత్ కర్నూలు నగరంలో భారీ సైకిల్ యాత్ర నిర్వహించారు. 57, 59, 60, 55, 56వ వార్డుల్లో సైకిల్‌పై పర్యటిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కూటమి మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూషను, 57వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి జ్యోతి, 59వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి వరలక్ష్మి, 60వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి శ్రీలక్ష్మి, 55వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి కొరకంచి రవి, 56వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి సుంకన్నలను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కర్నూలు నగరంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే కూటమి అభ్యర్థుల విజయం అవసరమని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గెలిస్తే నగర అభివృద్ధికి ఆటంకాలు కలిగే అవకాశం ఉందని మంత్రి అన్నారు. రెండున్నరేళ్ల తమ పాలనలో ఎంతో అభివృద్ధి చేశామని చెప్పారు. రూ. 50 వేల కోట్ల పెట్టుబడులు ఓర్వకల్లుకు తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఈ పెట్టుబడులు గ్రౌండింగ్ అయితే వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. పెట్టుబడుల రాకతో కర్నూలు జిల్లా రూపురేఖలు మారిపోతాయన్నారు. ఎంపీ బస్తీపాటి నాగరాజు మాట్లాడుతూ అభివృద్ధి చేసే కూటమికి ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మంత్రి టీజీ భరత్ నాయకత్వంలో కర్నూలు ఎంతో అభివృద్ధి అవుతోందన్నారు. మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూష మాట్లాడుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.ఇందిరాగాంధీ నగర్ ఆర్చ్ వద్ద ప్రారంభమైన సైకిల్ యాత్ర సీతారాం నగర్ ఆటో స్టాండ్, ఆయుష్మాన్ హాస్పిటల్, భగత్ సింగ్ నగర్, ఉమాదేవి హాస్పిటల్ మీదుగా నరసింహారెడ్డి నగర్ వాటర్ ట్యాంక్ వద్ద ముగిసింది. యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పలువురు రోడ్లపైకి వచ్చి పూలమాలలతో మంత్రికి స్వాగతం పలికి తమ మద్దతు తెలిపారు. ప్రధాన సర్కిళ్ల వద్ద మంత్రి టీజీ భరత్ మాట్లాడారు. అశోక్ నగర్ పంపు హౌస్ వద్ద గూడెం కొట్టాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సైకిల్ యాత్రకు మద్దతు తెలిపారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.

## నగర పంచాయితీ ఎన్నికల ప్రచారరానికి బేతంచెర్లకు ఎంఎల్ఎ కోట్ల రాక.

**బేతంచెర్ల అక్టోబర్ 24 ( నంది పత్రిక ).** బేతంచెర్ల నగర పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, కేంద్ర మాజీ మంత్రివర్యులు, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి నేడు అనగా 25-10-2026 ఆదివారం ఉదయం 8:00 గంటలకు బేతంచెర్ల నగర పంచాయతీలోని 9,10,11 వ వార్డులలో ( శ్రీనగర్ కాలనీ) మధ్యాహ్నం 12:00 గంటలకు 25, 26, 27, ( అమ్మవారి శాల, సంత మార్కెట్ ఏరియాలలో ) ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొన నున్నారని కావున పాత్రికేయ మిత్రులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరై ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ కార్యాలయం బేతంచెర్లవారు శనివారం తెలిపారు.



# నెట్టేకల్ సర్పంచ్ అభ్యర్థిగా మహేష్ యాదవ్ (తల్లి) గొల్ల లక్ష్మి యాదవ్?



**అధినేతల అండ కూడా మహేష్ యాదవ్ కే**

**ప్రజల ఆశీస్సులు... గెలుపు తథ్యం**

**20 ఏళ్ల సుదీర్ఘ ప్రజా సేవకు గుర్తింపు**

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని మండలం నెట్టేకల్ గ్రామ సర్పంచ్ ఎన్నికల రేసులో గొల్ల లక్ష్మి పేరు ప్రధానంగా వినిపిస్తోంది. లక్ష్మి కుమారుడు గొల్ల మహేష్ యాదవ్ గత 25 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ (టీడీపీ ) పట్ల, కొంకా ఫ్యామిలీ పట్ల ఎంతో విధేయతతో పనిచేస్తున్నారు. నాటి నుండి నేటి వరకు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి ఆయన నిరంతరం సేవలందిస్తున్నారు. 2009 ఎన్నికల్లో నెట్టేకల్ గ్రామంలో టీడీపీకి భారీ మెజార్టీ తీసుకురావడంలో మహేష్ కీలక పాత్ర పోషించారు. అప్పటి నుండి మీనాక్షి నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ, పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను విజయవంతంగా పూర్తి చేస్తున్నారు.

**జర్నలిస్టుగా, సామాజిక సేవకుడిగా సుపరిచితుడు:**

2009లోనే మహేష్ యాదవ్ విలేకరిగా సేవలందిస్తూనే, మరోవైపు టీడీపీ పట్ల తనకున్న అభిమానంతో ప్రజా సేవలో ముందుకు సాగారు. నిత్యం గ్రామంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సహాయం చేస్తూ అందరి మన్ననలు పొందారు. గతంలో చంద్రన్న బీమా పథకం ద్వారా గ్రామంలోని దాదాపు 10 పేద కుటుంబాలకు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కులు ఇప్పించి ఆదుకున్నారు.

**సొంత నిధులతో ప్రజా సమస్యల పరిష్కారం:**

2017లో గ్రామంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడినప్పుడు, మహేష్ యాదవ్ తన సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి ప్రజల దాహం తీర్చారు. అలాగే గ్రామంలో అంతర్గత రహదారులు వేయించి ప్రయాణ ఇబ్బందులను తొలగించారు. ఎంతోమంది నిరుపేదలకు రేషన్ కార్డులు, పింఛన్లు, కొత్త ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద దాదాపు 10 కుటుంబాలకు లక్షలాది రూపాయల వైద్య సహాయం అందజేశారు. యువతను ప్రోత్సహించేందుకు క్రికెట్ కిట్లు పంపిణీ చేయడంతో పాటు క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించి యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నారు.

**భవిష్యత్తు ప్రణాళికలు – సేవా కార్యక్రమాలు:**

ప్రస్తుతం 2026లో కొత్తగా మరో 15 మందికి పింఛన్లు ఇప్పించేందుకు, 10 నూతన గృహాల నిర్మాణాలను చేపట్టేందుకు ఆయన ముందడుగు వేశారు. మరీ ముఖ్యంగా ఎస్సీ కాలనీ యువత కోరిక మేరకు, సుమారు 50 వేల రూపాయల వ్యయంతో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అవసరమైన గరుసు (బేస్) పనులను త్వరితగతిన పూర్తి చేయించి గ్రామంలో దూసుకుపోతున్నారు.

**అధినేతల ఆశీస్సులు – గెలుపుపై ధీమా:**



విపక్షంలో ఉన్న సమయంలో అప్పటి ప్రభుత్వంపై ప్రజా సమస్యలపై వార్తలు రాసినందుకు మహేష్ యాదవ్‌పై అక్రమ కేసులు బనాయించారు. ఆర్థికంగా, మానసికంగా ఎంత నష్టం వాటిల్లినా ఆయన నమ్ముకున్న పార్టీని, నాయకులను వదిలిపెట్టలేదు. ప్రస్తుతం ఆయన 12వ యూనిట్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, నాలుగు గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. మహేష్ యాదవ్ చేసిన సుదీర్ఘ సేవలను గుర్తించిన అధిష్ఠానం, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఈసారి నెట్టేకల్ సర్పంచ్ అభ్యర్థిగా మహేష్ యాదవ్ కుటుంబానికే టికెట్ ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పార్టీ యువ నేతలు భూపాల్ చౌదరి, మారుతీ నాయుడు, సిద్ధార్థ నాయుడు ఆశీస్సులు కూడా వీరికి పుష్కలంగా ఉన్నాయి. ఇప్పటికే మారుతీ నాయుడు స్వయంగా మీనాక్షి నాయుడు దృష్టికి మహేష్ యాదవ్ పేరును తీసుకెళ్లి చర్చించగా, అభ్యర్థిత్వం దాదాపు ఖరారైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నెట్టేకల్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో మహేష్ యాదవ్ కుటుంబం భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఆయన మద్దతుదారులు గ్రామంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నెట్టేకల్ సర్పంచ్ స్థానాన్ని మహేష్ యాదవ్ కైవసం చేసుకుంటారో లేదో తెలియాలంటే నవంబర్ 26 వరకు వేచి చూడాల్సిందే.

# 25వ వార్డు కార్పొరేటర్ గా పెరుగు పురుషోత్తం రెడ్డిని గెలిపించండి

## ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఎన్నికల ప్రచారం



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూల్ కార్పొరేషన్ 25వ వార్డు. కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థి పెరుగు పురుషోత్తం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్లూరు అర్బన్ 25 వ వార్డు టెలికాం నగర్ లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పెరుగు పురుషోత్తం రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అలాగే మేయర్ అభ్యర్థి విజయ ప్రత్యూష సైకిల్ గుర్తుపై మరొక ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెరుగు వేణు కళావతమ్మ,అరుణ్ కుమార్ రెడ్డి, మైనారిటీ నాయకులు చాంద్ బాషా,వార్డ్ నాయకులు శ్రీకాంత్, చిన్ని, కాలని మహిళలు,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 44 వ వార్డు కార్పొరేటర్ గా బిజెపి అభ్యర్థి బి రమాదేవిని గెలిపించండి

## కూటమి ప్రభుత్వముతోనే అభివృద్ధి సాధ్యం

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి యాదవ్



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు కార్పొరేషన్ 44వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి బి రమాదేవిని, కర్నూలు కార్పొరేషన్ మేయర్గా పోటీ చేస్తున్న బుల్లెద్దుల ప్రత్యూషను గెలిపించాలని బిజెపి మద్దిలేటి యాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం 44వ వార్డు కల్లూరులో కార్పొరేటర్ అభ్యర్థి బి రమాదేవితోపాటు కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అభ్యర్థి బి రమాదేవి మాట్లాడుతూ పాత కల్లూరులోనే నివాసం ఉన్న తాము 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు గత కొన్నేళ్లుగా కాలనీ ప్రజలకు సుపరిచితులుగా తమ కుటుంబం ఉంది అన్నారు. కూటమి తరపున తనకు కార్పొరేటర్ సీటు కేటాయించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి యాదవ్ మాట్లాడుతూ కర్నూల్ నగరాభివృద్ధిలో మాజీ రాజ్యసభ సభ్యుడు టీ జీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కీలక భూమిక పోషిస్తున్నారని చెప్పారు అలాగే కర్నూల్ కార్పొరేషన్ లో మేయర్ అభ్యర్థి బుల్లెద్దుల ప్రత్యూష సైకిల్ గుర్తుపై 44వ వార్డు కార్పొరేటర్ బి రమాదేవి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు బిజెపి నాయకులు గూడూరు లక్ష్మీదేవి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మన రాష్ట్రానికి అనేకమార్గాల ద్వారా నిధులను కేటాయిస్తూ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అదే తరహాలో కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా ముందుకు సాగుతుందని తెలిపారు. కర్నూల్ నగరంలో కూడా కూటమి అభ్యర్థులను అత్యంత మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు మేయర్ పీఠాన్ని కూడా అందించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంజార్టీ పవన్ కుమార్, అలిపిర క్రిస్టఫర్ బిజెపి నాయకులు మీసాల గంగాధర్ తారకేశ్వర్ రెడ్డి విశ్వనాథ్ శివరామ్ తదితరులు పాల్గొన్నారు

# బేతంచర్లలో 18 నామినేషన్లకు ఆమోదం.

## -నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు.

**బేతంచెర్లఅక్టోబర్24(నందిపత్రిక).** బేతంచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎం.పీ.టీ.సీ ఎన్నికలకు సంబంధించి దాఖలైన నామినేషన్ పత్రాల పరిశీలన ప్రక్రియను అధికారులు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నట్లు నిర్ధారించిన అనంతరం, మొత్తం 18 నామినేషన్లను ఆమోదించారు. ఈ పరిశీలన ప్రక్రియలో రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీమతి బషీరున్నిసా బేగం, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఎం. ఫజుల్ రహిమాన్ పాల్గొన్నారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను ఎన్నికల నిబంధనల ప్రకారం జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర వివరాలను తనిఖీ చేశారు. పరిశీలన అనంతరం ఎలాంటి అభ్యంతరాలు లేకుండా మొత్తం 18 నామినేషన్లకు ఆమోదం తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. ఎం.పీ.టీ.సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ, పత్రాల పరిశీలన వంటి కీలక ప్రక్రియలను ఎన్నికల నియమావళికి అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. మొత్తం మీద బేతంచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దాఖలైన 18 నామినేషన్ల పత్రాలూ ఆమోదం పొందడంతో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తయింది.



# కౌంటింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలి





**అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు**

**ఆర్వోలు, ఏఆర్వోలకు పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలపై అవగాహన**

**బ్యాలెట్ బాక్స్ నిర్వహణపై ప్రాయోగిక ప్రదర్శన**

**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియలో విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటించాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపాలిటీల రిటర్నింగ్, అసిస్టెంట్ రిజి అధికారులకు పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ట్రైనింగ్ నోడల్ అధికారి, డ్వామా పీడీ ఐ. నరసింహ రెడ్డి, మేయర్ స్థాన రిటర్నింగ్ అధికారి, సెట్కూరు సీఈఓ డాక్టర్ కే. వేణుగోపాల్‌తో కలిసి చల్లా ఓబులేసు బ్యాలెట్ బాక్స్ నిర్వహణపై ప్రాయోగిక ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. ఓట్ల లెక్కింపు రోజున విధుల్లో ఎటువంటి అలసత్వానికి తావివ్వకూడదని, లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ రోజున విధులకు కేటాయించిన సిబ్బంది నిర్ణీత సమయానికి ముందుగానే చేరుకోవాలని, అభ్యర్థుల ఏజెంట్లు సైతం ముందుగానే హాజరయ్యేలా చొరవ తీసుకోవాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సుల సీల్స్‌ను పరిశీలించిన తర్వాతే నిబంధనల ప్రకారం వాటిని తెరవాలని, బ్యాలెట్ పత్రాల సంఖ్యను సంబంధిత రికార్డులతో సరిచూసుకోవాలని సూచించారు.

బ్యాలెట్ పత్రాల లెక్కింపులో భాగంగా మొదటగా వాటిని కట్టలుగా విభజించి, అనంతరం నిబంధనల ప్రకారం కలిపి అభ్యర్థుల వారీగా ఓట్లను వర్గీకరించి లెక్కించాల్సి ఉంటుందని వివరించారు. ప్రతి 25 బ్యాలెట్ పత్రాలతో ఒక కట్టను ఏర్పాటు చేసి, 1,000 బ్యాలెట్ పత్రాలను ఒక లెక్కింపు టేబుల్‌కు కేటాయించే విధానంపై అవగాహన కల్పించారు. చెల్లిన, చెల్లని ఓట్లను గుర్తించే సమయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సందేహాస్పద బ్యాలెట్ పత్రాల విషయంలో నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రతి రౌండ్‌లో లెక్కించిన ఓట్ల వివరాలను సక్రమంగా నమోదు చేసి, సంబంధిత రికార్డులను జాగ్రత్తగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పారదర్శకత, కచ్చితత్వం అత్యంత ముఖ్యమని, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తిస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ సూచించారు.

# జిల్లా జైలు భద్రతను పరిశీలించిన ...

# కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్





**జైలు భద్రత పై అధికారులకు పలు సూచనలు చేసిన ...జిల్లా ఎస్పీ.**

**సీసీ కెమెరాల పనితీరు, ఖైదీల బ్యారక్‌లను పరిశీలించిన ఎస్పీ.**

**ఖైదీలు జైలు జీవితాన్ని గుణపాఠంగా తీసుకుని, పరివర్తనతో మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేయాలి.**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** జిల్లా జైలు భద్రతను సమీక్షించడంతోపాటు, భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేసే ఉద్దేశంతో శనివారం కర్నూలు సమీపంలోని పంచలింగాల వద్ద ఉన్న జిల్లా జైలును కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సందర్శించి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

సెక్యూరిటీ రివ్యూ కమిటీ సమావేశంలో భాగంగా జైలు పరిసరాలు, ఖైదీల బ్యారక్‌లు, సందర్శకుల గది, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.

జైలులోని భద్రతా ఏర్పాట్లు, ఖైదీల పరిరక్షణ, జైలు నుంచి ముద్దాయిలను కోర్టులకు తీసుకెళ్లే ఎస్కార్ట్ విధానం తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఖైదీలు జైలు జీవితాన్ని ఒక గుణపాఠంగా తీసుకోవాలని, గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకుని తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు. ఖైదీలలో సత్ప్రవర్తన, పరివర్తన పెంపొందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జైలు భద్రతపై జైలు అధికారులతో, సెక్యూరిటీ రివ్యూ కమిటీ సభ్యులతో సమీక్షించారు.

ఖైదీల కదలికలపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు.

భద్రతా లోపాలకు తావులేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఖైదీలను కోర్టులకు తరలించే సమయంలో ఎస్కార్ట్ సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

జైలు భద్రతతోపాటు ఖైదీలలో సానుకూల మార్పు తీసుకురావడానికి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

జైలు పరిసరాలు, నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ గారు సంతృప్తి వ్యక్తం చేసి, జైలు విజిటింగ్ బుక్‌లో సంతకం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, జిల్లా జైలు సూపరింటెండెంట్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి , జిల్లా సబ్ జైళ్ల అధికారి జి. రామక్రిష్ణ యాదవ్, జైలర్ జి. ఎరికి నాయుడు, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసూదన్ రావు, ఆర్ ఐ ఎస్. జావీద్ , డిప్యూటీ జైలర్లు సి. అయ్యావార్ రెడ్డి, డి. నాగరాజు, ఇతర జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# ఆళ్లగడ్డ మున్సిపాలిటీ ఎన్నికల్లో రాజీ కాలేదు





## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ
## ప్రతిపక్ష నేతల విమర్శలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది
## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, ప్రతినిధి అక్టోబర్ 24 నంది పత్రిక** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిననామినేషన్లు సక్రమంగా లేకపోవడం వల్లనే తెలుగుదేశం పార్టీ మున్సిపల్ చైర్మన్ తో పాటు 22 వార్డులలో ఏకగ్రీవంగా విజయం సాధించిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. ఆమె శనివారం సాయంత్రం ఆళ్లగడ్డ లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్ష నేతల విమర్శలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని చమత్కరించారు వారు మాకు నీతులు చెప్పటం ఏమిటని ప్రశ్నించారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో ఒకసారి మననం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే తమ పరిస్థితి ఏమిటో స్పష్టమవుతుందని ఎన్నికలకు పోలేక ఇంట్లో కూర్చొని రాజకీయాలు చేశారని విమర్శించారు. 2104లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎంపీటీసీలు 2 శాతం ఏకగ్రీవాలు కాక, 2020లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 24 శాతం ఏకగ్రీవాలు అయ్యాయని ఆమె గుర్తు చేశారు 2014లో జడ్పిటిసిలు ఒకటి మాత్రమే ఏకగ్రీవం అయ్యాయన్నారు. 2020లో 19 శాతం జడ్పిటిసిలు ఏకగ్రీవ అయ్యాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కడప జిల్లాలో ఎంపీటీసీలు 79శాతం, జడ్పీటీసీలు 76 శాతం జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏకగ్రీవం అయ్యాయని వైసిపి వారు దీనికి ఏం సమాధానం చెప్తారని ఆమె ప్రశ్నించారు. నాటి వైసిపి సోషల్ మీడియాలో అప్పటి కథనాలు నేటికీ అలాగే ఉన్నాయని గుర్తు చేశారు.

నిమ్మగడ్డకు రాజకీయాలు కావాలా? గ్రామ స్వరాజ్యం అంటే ఏకగ్రీవాలు కావాలనినాటి సోషల్ మీడియాలో మీరు ప్రచురించటం నిజం కాదా అని ఆమె ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఏకగ్రీవాలు అయితే ప్రతి గ్రామానికి రూ.10 లక్షలు ఇస్తామని చెప్పి నిధులను కాజేసింది నాటి వైసిపి ప్రభుత్వం అని విమర్శించే. నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని వైసీపీ తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారనన్నారు రాష్ట్రంలోనీ 9829 ఎంపిటిసిస్థానాల్లో 32095 నామినేషన్లు దాఖలు కాగా, అందులో టిడిపి 15012వైసిపి 12419 నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. జెడ్ పి టి సి లు659కాగా మొత్తం నామినేషన్లు2805కాగా వైకాపా 1092, టిడిపి 1058 దాఖలైనట్లు తెలిపారు. కేంద్రం డిసెంబర్ నెలలో మన రాష్ట్రానికి అందించే 12000కోట్లు నిధులను రాకుండా అడ్డుకునేందుకు వైసిపి కుట్ర పన్నుతున్నట్లుఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని వాటిని జరగనివ్వకూడదని ఉద్దేశంతోనే వైసిపి కపటనాటకాలు ఆడుతున్నట్లు తెలిపారు.వైకాపా పార్టీ అవి అన్యాయాలు జరుగుతున్నాయని ఆరోపించటం ఏమిటని ఎక్కడ జరుగుతున్నాయో తెలపాలని ఆమె అన్నారు ఆళ్లగడ్డ విషయానికొస్తే ఆళ్లగడ్డ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితం పై అందరు ఆశ్చర్యపోతున్నట్లు అన్నారు. ఈ ఫలితం ఎలా వచ్చిందో అర్థం కావడం లేదన్నారు. రాజకీయాల గురించి అవగాహన లేనివారు నంద్యాలలో ఆళ్లగడ్డలో రాజీ రాజకీయాలు నడిచాయని మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. ఆళ్లగడ్డ ఎక్కడ కూడా రాజీ కాలేదని స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీలోని 32 వార్డులలో వైసీపీ వారు అన్నిటికీ నామినేషన్లు వేయగా పరిశీలనలో ఐదు నామినేషన్లు తొలగించబడినాయన్నారు దీంతో వారు గెలుపు సాధ్యం కాదనుకుని తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. దీంతోమున్సిపాలిటీ పీఠాన్ని టిడిపి కైవసం చేస్తుందని అన్నారు. రాజీమార్గం అంటే చైర్మన్ ఒక పార్టీకి వైస్ చైర్మన్ మరొక పార్టీకి దక్కుతుందని ఇక్కడ అన్ని పదవులుతెలుగుదేశం పార్టీకి దక్కాయన్నారు.ఓటమి భయంతోనే వైకాపా నామినేషన్లు ఉపసంహరించు ఉన్నారని, తమ నాయకత్వం ఉన్నంతవరకు ఆళ్లగడ్డలో రాజీ ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రాజీమార్గంలో ఎక్కడ కూడ రాజీ కాలేదన్నారు. వైసిపి ప్రభుత్వంలో తాము రాజీ కాకుండా పోటీ చేసి మూడు స్థానాల్లో గెలుపు సాధించిన అంశాన్ని వారు గుర్తు చేశారు. ఐదు ఓట్ల స్వల్ప తేడాతో ఐదు కౌన్సిలర్ స్థానాలను అప్పట్లోనే తెలుగుదేశం పార్టీ నుంచి చేజారిపోయాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ ఐదు వేల ఆధిక్యం వచ్చిన అంశాన్ని ఆమె గుర్తు చేస్తూ అదే తరహాలోనే ఇప్పుడు మున్సిపాలిటీలో విజయం సాధించినట్లు తెలిపారు. ఆళ్లగడ్డలో తెలుగుదేశం వారు అరాచకాలు చేశారని వైకాపా వారు విమర్శలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే నాలుగు రోడ్ల కూడలిలో అన్యాయం జరిగిందని ధర్నా చేయడం సబబు కాదన్నారు. తమ పార్టీకి చెందిన వారిని దూషిస్తూ అధికారంలోకి తాము వస్తే అంతు చూస్తామనటం ఏమిటని ఆమె ప్రశ్నించారు. జరిగిన అంశాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం హీరో యీజమా?తమ టిడిపి కార్యకర్తలు మాట్లాడిన అంశాలను సభ్యత కాదని ఆ వీడియోలను తాము పోస్ట్ చేయలేదన్నారు. ఉన్నత స్థాయిలో హుందాతనంగా రాజకీయాలు చేయాలని మాజీ ఎమ్మెల్యే వీధి రౌడీల ప్రవర్తించడం ఏమిటని ఆమె విమర్శించారు.ఎస్సీ ఎస్టీలను దూషించిన వైసీపీ మాజీ కౌన్సిలర్ ను మీరు ఎలా వెనకేసుకు వస్తారని అడిగారు. ఏదో జరుగుతుందని సృష్టించడానికి ఎవరు రాళ్లు వేయకపోయినా వేసినట్లుగా చిత్రీకరించారన్నారు. వైకాపా వారు భయంతోనే నామినేషన్లు వేయలేదని అంశం వాళ్ల నాయకుడుజగన్మోహన్ రెడ్డి కూడా తెలుసని ఆమె అన్నారు. కావాలనే గొడవలు సృష్టించాలని జగన్మోహన్ రెడ్డి వైసిపి పార్టీ శ్రేణులను అన్నిచోట్ల పోటీలో ఉండాలని ఆదేశించినట్లు భూమా అఖిల ప్రియ తెలిపారు.

## చిన్నటేకూరు గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షుడిగా కె మద్దిలేటి



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామ శ్రీ గోపాలకృష్ణ సంఘం మాజీ అధ్యక్షులు కె పెద్ద ఈశ్వరయ్య అద్వర్యంలో ఎన్నికల అధికారి డాక్టర్ డి అమృత పర్యవేక్షణలో సభ్యుల సమక్షంలో గొర్రెల పెంపకం దారుల సంఘానికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చిన్నటేకూరు గ్రామ గొర్రెల పెంపకదారుల సంఘం పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా కె మద్దిలేటి, ఉపాధ్యక్షులుగా కె రాజు, డైరెక్టర్లుగా కె చిన్న ఈశ్వరయ్య, కె సుంకన్న, కె ప్రభాకర్, కె ఆంజనేయులు, కె లక్ష్మన్న, కె చిన్న రామాంజనేయులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి డి అమృత ప్రకటించారు.

## సారా తయారీకి బెల్లం విక్రయించ రాదు

### ఎక్సైజ్ సి ఐ విజయకుమార్



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 24, నంది పత్రిక** సారాయి తయారు చేసే నేరస్తులకు బెల్లం అమ్మడం నేరంగా పరిగణించబడుతుండి కాబట్టి సారా తయారికి బెల్లం విక్రయించ రాదనీ ఆళ్లగడ్డ ఎక్సైజ్ సీఐ విజయ కుమార్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బెల్లం వ్యాపారులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బెల్లం స్టాకు రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. అలాగే అధికారులు కోరినప్పుడు రికార్డులు చూపించాలని తెలిపారు. బెల్లం కొనుగోలు, అమ్మకాలకు సంబందించిన రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

## ఐక్యతే బలం.. పార్టీ నిర్ణయమే శిరోధార్యం!
### ఎంఎల్ఏ సహకారంతో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయం.!
### కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,: మేరువ చిన్న నరసింహారెడ్డి



**శిరివెళ్ల :-(నంది పత్రిక)** రాజకీయ పార్టీ లలో ఐక్యతకు ప్రాధాన్యత ఇస్తూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత శిరివెళ్ల మండల జడ్పీటీసీ అభ్యర్థి కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, శిరివెళ్ల మండల టిడిపి నేత మెరువ చిన్న నరసింహారెడ్డి ఇరువురు నేతలు తెలుగుదేశం పార్టీ వర్గాలను ఏకతాటిపై నడిపిస్తున్నారు..కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మరియు మెరువ చిన్న నరసింహారెడ్డి గారీ పేర్లు రాజకీయ వర్గాల్లో ప్రముఖంగా వినిపిస్తున్నాయి.ఎంపిటిసిల అభ్యర్థిత్వంపై ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ గారు అవకాశం కల్పించిన నేపథ్యంలో ఎంఎల్ఏ నిర్ణయాన్ని గౌరవిస్తూ నామినేషన్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుందివ్యక్తిగత ఆశయాల కంటే పార్టీ ఐక్యతకు, కూటమి బలోపేతానికి ప్రాధాన్యం ఇవ్వాలనే సందేశాన్ని ఈ సందర్భంగా వారు చాటినట్లయింది. కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మేరువ చిన్న నరసింహారెడ్డి సమక్షంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో నామినేషన్ కార్యక్రమాలను పొలిటికల్ సందడిగా నిర్వహించారు ఇరువురు స్థానిక బలమైన రాజకీయ అగ్ర నేతలు పాల్గొనడం వల్ల రాజకీయంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.రాజకీయాల్లో నాయకులకు కార్యకర్తలకు పదవుల కోసం పోటీ చేయడం సహజమే అయినప్పటికీ, పార్టీ నిర్ణయమే శిరోధార్యంగా ఏక తాటిపై తీసుకురావడం పార్టీ బలానికి కీలకమనే విదంగ కృషి చేసినట్లు పలువురు టీడీపీ నేతలు పేర్కొంటున్నారు. ఐక్యతకు ప్రాధాన్యమిచ్చే పరిణామంగా కనిపిస్తోంది.స్తానిక సంస్థల ఎన్నికల కోసం కలిసికట్టుగా పనిచేయడమే నాయకులకు కార్యకర్తలకు ఆతీతంగా రాజకీయ సందేశాన్ని కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మరియు మేరువ చిన్న నరసింహా రెడ్డి పార్టీ వర్గాల్లో ఐక్యత నింపెందుకు విశేష కృషి చేసినట్లు తెలిపారు. ఎంపీటీసీ అభ్యర్తుల విజయం కోసం నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపైకి రావడం శిరివెళ్ల మండల రాజకీయాల్లో ఐక్యతే తమ బలం అభివృద్ధి సంక్షేమమే తమ ధ్యేయం అన్న విధంగా జడ్పిటిసి అభ్యర్థి కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , టిడిపి మండల నేత నరసింహారెడ్డి కృషి చేయడం వల్ల పార్టీ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నట్టు అయింది..

## ఆళ్లగడ్డలో 13 నామినేషన్లు తొలగింపు



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 24 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలంలోని పది ఎంపిటిసి లకు 62 నామినేషన్లు దాఖలు గాక 13 నామినేషన్లను తొలగించినట్లు ఆళ్లగడ్డ మండల రిటర్నింగ్ అధికారి హరిగోపాల్, సహా య ఎన్నికల అధికారి ఆళ్లగడ్డ ఎంపీడీవో నూర్జహాన్ శనివారం తెలిపారు. దీంతో పరిశీలన అనంతరం 49 మంది బరిలో ఉన్నట్లు వారు తెలిపారు.

## దాఖలైన 138 నామినేషన్ పత్రాలూ ఆమోదం



**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 24 నంది పత్రిక**జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి దాఖలైన మొత్తం 138 నామినేషన్ పత్రాలను పరిశీలించిన అనంతరం అన్నింటినీ ఆమోదించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్, జడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.ఆర్. కల్పశ్రీ తెలిపారు. నామినేషన్ పత్రాల పరిశీలన ప్రక్రియలో భాగంగా దాఖలైన 138 నామినేషన్లను నిబంధనల మేరకు పరిశీలించి, మొత్తం 138 నామినేషన్లను ఆమోదించినట్లు ఆమె పేర్కొన్నారు.

## కర్నూలు 51వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించిన బుట్టా రేణుక, కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, ఆదిమూలపు సతీష్

**కార్పొరేటర్ అభ్యర్థి సయ్యద్ ముజమ్మిల్, మేయర్ అభ్యర్థి సుశీలకు మద్దతుగా ప్రచారం**

**ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను గెలిపించి కర్నూలు నగర అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలకు విజ్ఞప్తి**



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలోని 51వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి సయ్యద్ ముజమ్మిల్ మరియు మేయర్ అభ్యర్థి సుశీల తరపున వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక , మాజీ కూడాచైర్మన్ శ్రీ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి , కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సతీష్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వార్డులో పర్యటిస్తూ స్థానిక ప్రజలను కలుసుకుని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అభ్యర్థి సయ్యద్ ముజమ్మిల్ ని, మేయర్ అభ్యర్థి సుశీల ని ప్రజలకు పరిచయం చేస్తూ, ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి ఇద్దరు అభ్యర్థులను గెలిపించాలని బుట్టా రేణుక , కోట్ల హర్షవర్ధన్ రెడ్డి , ఆదిమూలపు సతీష్ విజ్ఞప్తి చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలిపి కర్నూలు నగర అభివృద్ధికి తోడ్పడాలని, ప్రజల అవసరాలు, వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేసే అవకాశం కల్పించాలని కోరారు. 51వ వార్డులో ప్రజలను ఆత్మీయంగా కలుసుకుంటూ సాగిన ఎన్నికల ప్రచారంలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నాయకులు తమ విజ్ఞప్తిని ప్రజల ముందుంచారు. ఈ కార్యక్రమంలో 51వ వార్డుకు చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొగుళ్లపల్లి మండల కేంద్రంలో వివిధ కుటుంబాలను పరామర్శ

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,

మొగుళ్లపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా నల్ల కనకమ్మ, దొడ్ల రాజయ్య కుటుంబాలను పరామర్శించడంతో పాటు, పోతుగల్లు గ్రామంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపెల్లి చంద్రయ్యను, ఈసిపేట గ్రామంలో కొడారి కేతమ్మను పరామర్శించారు.అలాగే కోరీక్షాల గ్రామంలో మేదరవేణి రాజమ్మను, గడ్డ భూమయ్యను, బంగ్లాపల్లి గ్రామంలో గోనెల ఓదెమ్మను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 32వ వార్డులో కూటమి అభ్యర్థి పింకీ ముమ్మర ప్రచారం.

### భాస్కర్ రెడ్డి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాం.
### ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథితో కలిసి ప్రచారంలో పాల్గొన్న చాగి మల్లికార్జున్రెడ్డి.





**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని పట్టణంలోని 32వ వార్డులో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. భారతీయ జనతా పార్టీ కూటమి అభ్యర్థిగా కౌన్సిలర్ స్థానానికి పోటీ చేస్తున్న మాదిగ పింకీకి మద్దతుగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున రెడ్డి తదితర కూటమి నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. భాస్కర్ రెడ్డి కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు.

**20 ఏళ్లుగా అభివృద్ధికి దూరంగా కాలనీ!** భాస్కర్ రెడ్డి కాలనీ గత 20 ఏళ్లుగా ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని కూటమి నాయకులు పేర్కొన్నారు. కాలనీలో ప్రధానంగా డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించి కాలనీని అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని వెల్లడించారు.

**ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం: పింకీ** 32వ వార్డు ప్రజలు తనను ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కూటమి అభ్యర్థి మాదిగ పింకీ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తానని, కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

**సమస్యల పరిష్కరమే లక్ష్యం: బీజేపీ నాయకుడు కిరణ్** ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు కిరణ్ మాట్లాడుతూ.. 20 సంవత్సరాలుగా గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి చేసి అని అన్నారు. భాస్కర్ రెడ్డి కాలనీలో డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు కూటమి అభ్యర్థి పింకీని ఆదరించి గెలిపిస్తే కాలనీ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి మద్దతుగా ఓటర్లను అభ్యర్థించారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి.



## ఓటర్ల నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీప్ అక్టోబర్ 24 నంది పత్రిక** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులను ఆదేశించారు. కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో శనివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా పాఠశాలలో, ఇంజినీరింగ్ కళాశాలలు, వైద్య కళాశాలలు, పీజీ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు తదితర ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అర్హులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఎన్నికల నిబంధనలు, ఓటరుగా నమోదు పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు నమోదుకు నిర్దేశించిన అర్హతలు, బోధనా అనుభవ నిబంధనలు, ఇతర షరతులపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. విద్యాసంస్థల వారీగా అర్హులైన వారి వివరాలను సేకరించి, నిర్ణీత గడువులోగా ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఇప్పటివరకు మొత్తం 839 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. వీరిలో 808 మంది ఆఫ్లైన్ ద్వారా, 31 మంది ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. 2024 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో జిల్లాలో సుమారు 3,500 మంది ఓటర్లుగా నమోదయ్యారని పేర్కొన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుత ఎన్నికల్లో అర్హులైన ఓటర్ల నమోదు సంఖ్య పెరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులు ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ అన్నారు. అయితే, శశి, స్వర్ణాంధ్ర, విష్ణు, డీఎన్ఆర్, నారాయణ, చైతన్య, వెస్ట్ బెర్రీ, ఆదిత్య తదితర ప్రముఖ ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు సమావేశానికి హాజరుకాకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత విద్యాసంస్థల ప్రతినిధులను మరుసటి రోజు పిలిపించి, జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని డీఆర్వో, జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాస్వామ్యబద్ధంగా పరిష్కరించుకోవడంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఉపాధ్యాయుడికి వివరించి, అర్హులైన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. గ్లోరియా, కేఆర్సీ డిప్యూటీ కలెక్టర్ పి. ప్రభాకర్, జిల్లా విద్యాశాఖ అధికారి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా సమాచార శాఖ, భీమవరం వారిచే జారీ చేయడమైనది.



# నంద్యాలలో వైఎస్సార్‌సీపీకి షాక్

**పసుపు కండువా కప్పుకున్న 17వ వార్డు వైఎస్ఆర్సిపి కీలక నేత సురేష్ పాల్ బృందం**

**100 మంది అనుచరులతో టీడీపీలో చేరిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత సురేష్ పాల్**



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 24 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో తెలుగుదేశం పార్టీకి ప్రజా మద్దతు వెల్లువెత్తుతోంది. టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, 17వ వార్డు టిడిపి ఇంచార్జి గోసుల నాగేశ్వరరావు, ఎబినేజర్ , మాజీ కౌన్సిలర్లు మిద్దె ఉసేని, శివ శంకర్ యాదవ్ , దేవనగర్ దిలీప్, అజ్మీర్ ఆధ్వర్యంలో నంద్యాల టౌన్ 17వ వార్డు గోపాల్ నగర్‌కు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సురేష్ పాల్ తన 100 మంది ప్రధాన అనుచరులతో కలిసి శనివారం నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, ఎన్ఎండి ఫిరోజ్ ల సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. పార్టీలో చేరిన సురేష్ పాల్ మరియు వారి అనుచరులకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. నంద్యాల నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు ఉంటాయని భరోసా ఇచ్చారు. పార్టీలో చేరిన సురేష్ పాల్ మాట్లాడుతూ మంత్రి ఫరూక్ నాయకత్వంపై, తెలుగుదేశం పార్టీ విధానాలపై నమ్మకంతోనే తామంతా టీడీపీలో చేరామని, వార్డు స్థాయిలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు .



# తుపాను ముప్పుపై అప్రమత్తంగా ఉండాలి.. మత్స్యకారుల ప్రాణరక్షణే ప్రథమ ప్రాధాన్యం

- సముద్రంలో ఉన్న 91 మత్స్య5కార బోట్లను సురక్షితంగా తీరానికి చేర్చేందుకు చర్యలు చేపట్టాలి
- రాష్ట్రవ్యాప్తంగా 30,043 బోట్లలో 29,952 బోట్లు తీరానికి చేరుకున్నాయి
- అన్ని తీరప్రాంత జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు.. నిరంతర పర్యవేక్షణ
- మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలో చేపల వేటకు వెళ్లొద్దు
- రైతులు పంటల రక్షణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి.. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి, బ్యూరో చీఫ్ అక్టోబర్ 24: నంది పత్రిక** బంగాళాఖాతంలో ఏర్పడిన బలమైన అల్పపీడనం తుపానుగా మారే అవకాశమున్న నేపథ్యంలో రాష్ట్రంలోని తీరప్రాంత జిల్లాల అధికారులు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. తుపాను ప్రభావంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ మేరకు శనివారం మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్‌తో మంత్రి ఫోన్‌లో మాట్లాడి తుపాను ప్రభావం, సముద్రంలో ఉన్న మత్స్యకార బోట్ల పరిస్థితి, తీరప్రాంత జిల్లాల్లో చేపట్టిన ముందస్తు చర్యలపై సమీక్షించారు. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ నెల 26 నాటికి తుపాను ఏర్పడి, 28 నాటికి ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపించే అవకాశమున్న నేపథ్యంలో అధికారులు ఎక్కడా నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం 5 గంటల నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం 30,043 మత్స్యకార బోట్లలో 29,952 బోట్లు హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల్లో సురక్షితంగా ఉండగా, మరో 91 బోట్లు సముద్రంలో ఉన్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. వీటిలో విశాఖపట్నం జిల్లాలో 37, అనకాపల్లిలో 1, కాకినాడలో 1, కృష్ణా జిల్లాలో 20, బాపట్ల జిల్లాలో 32 బోట్లు ఉన్నట్లు తెలిపారు. సముద్రంలో ఉన్న 91 బోట్లలో 72 మెకనైజ్డ్, 19 మోటరైజ్డ్ బోట్లు ఉన్నాయని వెల్లడించారు. ఈ బోట్లన్నీ వీలైనంత త్వరగా సురక్షితంగా తీరానికి చేరుకునేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మత్స్యకార సంఘాలు, బోటు యజమానులు, హార్బర్ అధికారులు, కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ సముద్రంలో ఉన్న ప్రతి బోటు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌కు 1,053 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంతం ఉందని, రాష్ట్రంలోని 12 తీరప్రాంత జిల్లాల పరిధిలో 555 సముద్ర మత్స్యకార గ్రామాలు, 350 చేపల ల్యాండింగ్ కేంద్రాలు, ఉన్నాయని తెలిపారు. భారత వాతావరణ శాఖ( ఐ ఎం డి) ఇప్పటికే సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులందరూ తమ పడవలతో తక్షణమే సురక్షితంగా తీరానికి చేరుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని తీరప్రాంత జిల్లాల్లో జిల్లా మత్స్యశాఖ అధికారులు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు కమిషనర్ రామశంకర్ నాయక్ మంత్రికి వివరించారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా చూడాలని, తీరప్రాంత గ్రామాల్లో తుపాను హెచ్చరికలపై విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల తదితర తీరప్రాంత జిల్లాల్లో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సముద్రంలో అలల ఉద్ధృతి, బలమైన గాలుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని బోట్లు, వలలు, ఇతర మత్స్యకార సామగ్రిని సురక్షిత ప్రాంతాల్లో భద్రపరచుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మరోవైపు తుపాను ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున రైతులు కూడా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. ముఖ్యంగా కోత దశకు చేరుకున్న పంటలు, కోసిన ధాన్యం, ఉద్యాన పంటలు దెబ్బతినకుండా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలన్నారు. పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువలు సిద్ధం చేసుకోవాలని, ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాల్లో భద్రపరచుకోవాలని, అరటి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు అవసరమైన ఆధారాలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఆక్వా రైతులు చెరువుల గట్లు, నీటి పారుదల వ్యవస్థలు, విద్యుత్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో వ్యవసాయ, ఉద్యాన, మత్స్యశాఖల క్షేత్రస్థాయి అధికారులు అందుబాటులో ఉండాలని, వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు రైతులు, మత్స్యకారులకు చేరవేయాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాల కంటే విలువైనది మరొకటి లేదని, మత్స్యకారులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. తుపాను ముప్పు పూర్తిగా తొలగే వరకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి రైతులు, మత్స్యకారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.



# జడ్పీటీసీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ



**భీమవరం బ్యూరో చీప్ అక్టోబర్ 24 నంది పత్రిక** పశ్చిమ గోదావరి జిల్లాలో జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్, జడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.ఆర్. కల్పశ్రీ శనివారం భీమవరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు.

నామినేషన్ పత్రాల్లో అభ్యర్థులు సమర్పించిన వివరాలు, అవసరమైన ధ్రువపత్రాలను పరిశీలించారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల పరిశీలన ప్రక్రియను నిర్వహించారు.



# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక సెలవులు..!

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, బ్యూరో చీఫ్ అక్టోబరు 24 నంది పత్రిక :** వైఎస్సార్ కడప జిల్లాలో సాధారణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి సెలవులు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం సవరించిన ఎన్నికల ప్రకటన మేరకు నవంబరు 1న కడప నగరపాలక సంస్థ, జిల్లాలోని పురపాలక సంఘాలు, నగర పంచాయతీల పరిధిలో పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, అలాగే పోలింగ్, ఓట్ల లెక్కింపు కేంద్రాల నిర్వహణకు వీలుగా సెలవులు ప్రకటించారు.

సెలవుల వివరాలు :

అక్టోబరు 31 (శనివారం): పోలింగ్ కేంద్రాలుగా వినియోగించే ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థలు, ఇతర భవనాలకు స్థానిక సెలవు ప్రకటించారు.

నవంబరు 1 (ఆదివారం): పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు, వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు స్థానిక సెలవు ప్రకటించారు. ప్రైవేటు సంస్థల ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు వర్తిస్తుంది.

నవంబరు 3 (మంగళవారం): ఓట్ల లెక్కింపు కేంద్రాలుగా వినియోగించే ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థలు, ఇతర భవనాలకు స్థానిక సెలవు ప్రకటించారు.

సెలవుల అమలుకు సంబంధించి జిల్లాలోని అన్ని శాఖల అధిపతులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ ఉత్తర్వులను సంబంధిత జిల్లా అధికారులకు పంపించడంతోపాటు, ఎన్నికల సెలవుల వివరాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సమాచార, పౌర సంబంధాల శాఖకు సూచించారు.

# సౌదీలో చిక్కుకున్న ఉమ్రా యాత్రికులు.. రంగంలోకి దిగిన ప్రభుత్వాలు

ఉమ్రా యాత్ర నిమిత్తం సౌదీ అరేబియాకు వెళ్లిన వందలాది మంది భారతీయ యాత్రికులు స్వదేశానికి తిరిగి రాలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కర్ణాటకకు చెందిన 600 మందికి పైగా, కశ్మీర్‌కు చెందిన మరో 36 మంది యాత్రికులు ప్రస్తుతం మక్కా, మదీనాలలో చిక్కుకుపోయారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న భద్రతా కారణాల దృష్ట్యా విమాన సర్వీసులు నిలిచిపోవడంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కర్ణాటక యాత్రికుల సమస్యపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు ఆయన శుక్రవారం లేఖ రాశారు. యాత్రికుల వద్ద నగదు నిల్వలు నిండుకున్నాయని, బస చేసిన హోటళ్ల యాజమాన్యాలు గదులు ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నాయని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. బాధితుల్లో వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఉన్నారని, స్థానిక స్వచ్ఛంద సంస్థల సాయం ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సౌదీలోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరిపి, అవసరమైతే ప్రత్యేక విమానాలు ద్వారా వారిని తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే తరహాలో, శ్రీనగర్ నుంచి సెప్టెంబర్ 25న బయలుదేరిన 50 మంది కశ్మీరీ యాత్రికుల బృందంలోని 36 మంది ఇంకా సౌదీలోనే ఉండిపోయారు. అక్టోబర్ 13న వారు ప్రయాణించాల్సిన ఇండిగో విమానం రద్దు కావడంతో తిరుగు ప్రయాణం నిలిచిపోయింది. దుబాయ్ లేదా ఇతర మార్గాల ద్వారా ప్రత్యామ్నాయ విమాన టికెట్ల ధరలు ఒక్కొక్కరికి లక్ష రూపాయలకు పైగా ఉండటంతో వారు కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నారు. రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సి వస్తోందని, వృద్ధులకు అవసరమైన మందులు కూడా అందుబాటులో లేక ఆందోళన చెందుతున్నామని బాధితులు వాపోతున్నారు. ఈ అంశంపై జమ్మూకశ్మీర్ ప్రభుత్వం సైతం కేంద్ర విదేశాంగ శాఖతో సంప్రదింపులు జరుపుతోంది. మరోవైపు, కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ, సౌదీలో చిక్కుకున్న భారతీయ యాత్రికులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. సహాయం కోసం రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ హెల్ప్‌లైన్ నంబర్లను ఆయన పంచుకున్నారు.

# పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

## జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

**భీమవరం బ్యూరో చీప్ అక్టోబర్ 24 నంది పత్రిక**భీమవరం పట్టణ ప్రజలకు ఎటువంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ మున్సిపల్ పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు. శనివారం భీమవరం అర్బన్ హెడ్ వాటర్ వర్క్స్‌ను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా వ్యవస్థ, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పరిశీలించి, వాటిలో నీటి నిల్వలు, పట్టణానికి తాగునీటి సరఫరా జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రజలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, నీటి నిల్వలు, సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. తాగునీటి సరఫరాలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంలో ఆర్డిఓ కె .ప్రవీణ్ కుమార్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ అధికారి ఆర్ విజయ్, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, తదితరులు ఉన్నారు.



# తుఫాను, భారీ వర్షాల వేళ ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి.

**అక్టోబర్ 27, 28 తేదీల్లో అత్యవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయవద్దు.**

**లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.**

**పునరావాస కేంద్రాలు, కంట్రోల్ రూమ్‌లను సిద్ధం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 24 నంది పత్రిక

అక్టోబర్ 27, 28 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, తుఫాను, వరదల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. శనివారం గూగుల్ మీటింగ్ ద్వారా రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, ట్రాన్స్‌కో, విద్య, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, వ్యవసాయ, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితర శాఖల అధికారులతో తుఫాను, భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులు, పిడుగులు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని, అత్యవసర సేవలకు అవసరమైన సిబ్బంది, పరికరాలు, సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడ నివసిస్తున్న ప్రజలను అవసరమైన సందర్భాల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ముఖ్యంగా లంక గ్రామాల్లోని వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అవసరమైన పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, అక్కడ తాగునీరు, పాలు, ఆహారం, వైద్య సేవలు, పారిశుద్ధ్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**కంట్రోల్ రూమ్‌లు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలి.**

జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్

ఫోన్ అబఎఎవతీ 08816299181 ఏర్పాటు చేయడంతో పాటు, అన్ని మండల కేంద్రాల్లో ఇప్పటికే ఉన్న కంట్రోల్ రూమ్‌లను అప్రమత్తం చేయాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అత్యవసర సమాచారంపై వెంటనే స్పందించేలా సిబ్బందిని అందుబాటులో ఉండాలని తెలిపారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. తుఫాను, వరదల సమయంలో ఏ ఒక్కరూ ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.



**కాలువలు, డ్రైనేజీలను ముందుగానే శుభ్రం చేయాలి.**

భారీ వర్షాల కారణంగా నీరు నిల్వ ఉండకుండా ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలువలు, డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడిక, తూడు, తూటికాడ తదితర అడ్డంకులను తొలగించి, వర్షపు నీరు సాఫీగా ప్రవహించేలా చూడాలన్నారు.

నీరు నిల్వ ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడ నీటి నిల్వను నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా మోటార్లు, ఇతర అవసరమైన పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

**రోడ్లపై రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు.**

భారీ వర్షాల వల్ల జాతీయ రహదారులు, ప్రధాన రహదారులు, ఇతర రహదారులు దెబ్బతిన్నా, నీటితో మునిగినా వెంటనే స్పందించి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సంబంధిత రహదారుల శాఖ అధికారులకు తెలిపారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా రహదారుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రమాదకర ప్రాంతాల వద్ద అవసరమైన హెచ్చరికలు ఏర్పాటు చేయాలని సూచించారు.

**విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకూడదు.**

భారీ వర్షాలు, తుఫాను సమయంలో తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, తీగలు దెబ్బతినే ప్రమాదం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు వెంటనే పునరుద్ధరించేలా సిబ్బంది, పరికరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. తుఫాను సమయంలో పారిశుద్ధ్య సిబ్బంది విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన నీటి నిల్వలు, ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.

**పాఠశాలలు, కళాశాలల విషయంలో ముందస్తు చర్యలు**

అక్టోబర్ 27, 28 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించే అంశంపై నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు తెలిపారు. అన్ని ఇంజినీరింగ్ కళాశాలలు సహా ఇతర విద్యాసంస్థలకు కూడా పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు సమాచారం అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

**రైతుల పంటలకు నష్టం కలగకుండా జాగ్రత్తలు.**

భారీ వర్షాల కారణంగా వ్యవసాయ భూముల్లో నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులను ఆదేశించారు. పంట పొలాల్లో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట్ల నీరు బయటకు వెళ్లేందుకు వీలుగా కాలువలు ఏర్పాటు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పంట పొలాలు ముంపునకు గురికాకుండా, రైతులు నష్టపోకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.

**మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దు**

వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లవద్దని తెలిపారు. సముద్రంలో వాతావరణ పరిస్థితులపై సంబంధిత శాఖలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, మత్స్యకారులకు హెచ్చరికలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని తెలిపారు.

**పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి**

భారీ వర్షాల అనంతరం వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శానిటేషన్ సిబ్బందికి అవసరమైన సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీలను నిరంతరం శుభ్రం చేయాలని తెలిపారు.

**అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు వద్దు.**

అక్టోబర్ 27, 28 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులు మినహా ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉరుములు, మెరుపులు, పిడుగులు సంభవించే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో తుఫాను, భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# బీసీ రాజ్యాధికారం సాధించాలంటే గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు తప్పనిసరి

**- రవి పటేల్ పిలుపు,**

**- నవంబర్ 6లోపు ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు చేసుకోవాలి,**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత, రాజ్యాధికారం దక్కాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు చేసుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (౦ త్రా) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు నవంబర్ 6తో ముగియనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

**గతంలో ఓటు వేసినవారు కూడా మళ్లీ నమోదు చేసుకోవాలి!** గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నామని, మళ్లీ నమోదు చేసుకోవాలా? అనే సందేహం చాలామందిలో ఉందని రవి పటేల్ పేర్కొన్నారు. అర్హులైన ఓటర్లు ప్రస్తుత ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో నిర్ధారించుకోవాలని, ఎన్నికల అధికారుల నిబంధనల ప్రకారం అవసరమైతే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులు సంబంధిత ధ్రువపత్రాలతో ఓటరు నమోదుకు ముందుకు రావాలని కోరారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో టీఆర్పీ పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని, గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్, మార్కుల మెమో తదితర అవసరమైన పత్రాలతో వారిని సంప్రదిస్తే నమోదు ప్రక్రియలో సహకరిస్తారని తెలిపారు. ఒక్క ఓటు కూడా వృథా కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




**ఓట్లు మనవి.. అధికారం మాత్రం అగ్రకులాలకేనా?**

రాష్ట్రవ్యాప్తంగా బీసీ రాజ్యాధికార ఉద్యమం బలంగా సాగుతున్న తరుణంలో, ప్రధాన రాజకీయ పార్టీలు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని రవి పటేల్ డిమాండ్ చేశారు. అగ్రకులాలకు చెందిన నాయకులకు అవకాశాలు కల్పిస్తూ, జనాభాలో గణనీయమైన వాటా కలిగిన బీసీలకు రాజకీయ అధికారంలో తగిన భాగస్వామ్యం కల్పించకపోవడం అన్యాయమని విమర్శించారు. బీసీల ఓటు బీసీల రాజకీయ ఎదుగుదలకు బలమైన ఆయుధం కావాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గ్రాడ్యుయేట్లు పెద్ద సంఖ్యలో ఓటర్లుగా నమోదు చేసుకొని, తమ సామాజిక వర్గాల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు పెరిగితేనే మన గొంతు రాజకీయ వ్యవస్థకు బలంగా వినిపిస్తుందని, ప్రజాస్వామ్యంలో మన హక్కులను సాధించుకునే అవకాశం మరింత బలపడుతుందని అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బీసీ రాజ్యాధికార సాధన కోసం పార్టీ నిరంతరం పోరాడుతోందని తెలిపారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్పీ బీసీ అభ్యర్థిని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే కృషి చేయాలని కోరారు. కావున భూపాలపల్లి నియోజకవర్గంలోని అర్హులైన గ్రాడ్యుయేట్లు నవంబర్ 6లోపు ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకొని, బీసీ రాజ్యాధికార ఉద్యమానికి అండగా నిలవాలని రవి పటేల్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, మోటపోతుల సమ్మయ్య, సురేందర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదగాలి

**- మహిళల నాయకత్వంపై సదస్సులో మంత్రి సీతక్క**

హైదరాబాద్ అక్టోబర్ 24 మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగి అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దా దనసరి అనసూయ సీతక్క ఆకాంక్షించారు. మహిళలు రాజకీయాల్లో ఎదిగే క్రమంలో ఎదురయ్యే వివక్ష అడ్డంకులకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మాదాపూర్లోని ఓ ప్రైవేట్ హోటల్లో శనివారం నిర్వహించిన "పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు.. మహిళా రాజకీయ నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం" అనే అంశంపై జరిగిన సదస్సుకు మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి గురుదీప్ సింగ్ సత్వాల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద, కర్ణాటక మాజీ ఎమ్మెల్యే అం ఇబి, సనతనగర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోట నీలిమతో పాటు, ఇప్పుడు రాష్ట్రాల కు చెందిన కాంగ్రెస్ మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తహరాపూర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

**- విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ భవనం, ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణాలకు భూమిపూజ,**



మండలంలోని తహరాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. గ్రామంలో నూతనంగా నిర్మించనున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ భవనంతో పాటు, ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ కుక్కల సరోజన ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుక్కల సరోజన మాట్లాడుతూ.. తహరాపూర్ గ్రామ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు, మహిళా సంఘాల ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతూ తహరాపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ సరోజన తెలిపారు.

## అనుమతి లేకుండా బాణసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**- ఇన్స్పెక్టర్ ఎన్. కరుణాకర్,**



రాబోయే దీపావళి పండుగను పురస్కరించుకుని, మట్వాడా పోలీస్ స్టేషన్ పరిధిలో ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా బాణసంచా నిల్వ చేసినా, విక్రయించినా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మట్వాడా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎన్. కరుణాకర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీపావళి పండుగ సమయంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బాణసంచా విక్రయించాలనుకునే వ్యాపారులు సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతులు పొందాలని స్పష్టం చేశారు. అలాగే, నివాస ప్రాంతాల్లో లేదా అనుమతి లేని ప్రదేశాల్లో బాణసంచా నిల్వ చేయడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి బాణసంచా నిల్వ చేసినా, విక్రయించినా గుర్తించి, నిబంధనల ప్రకారం సరుకును స్వాధీనం చేసుకోవడంతో పాటు బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారులు పోలీసులకు సహకరించి, ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన వాతావరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని ఇన్స్పెక్టర్ ఎన్. కరుణాకర్ కోరారు.

## కాకతీయ గౌడ హాస్టల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ





బహుజన యోధుడు, వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు హన్మకొండలోని కాకతీయ గౌడ హాస్టల్‌లో విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కత్తి వెంకటస్వామి గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను, బహుజనుల ఆత్మగౌరవం కోసం ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, సమాజ అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు అనంతుల రమేష్ గౌడ్, జూలూరి రంజిత్ గౌడ్, మార్క రవి గౌడ్, కూనూరు రంజిత్ గౌడ్, డాక్టర్ సోల్తి కిరణ్ గౌడ్, మాచర్ల శరత్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పులి శ్రీనివాస్ గౌడ్, జనార్ధన్ గౌడ్, మోహన్ గౌడ్, బొనగాని యాదగిరి గౌడ్, బైరి రవికృష్ణ గౌడ్, తీగల జీవన్ గౌడ్, స్వామి గౌడ్, యుగేందర్ గౌడ్, హరీష్ గౌడ్, జగన్ గౌడ్, మార్క విజయ్ గౌడ్, సంజయ్ గౌడ్, సోల్తి సారయ్య గౌడ్, ఏకాంతం గౌడ్, గోపి గౌడ్, రాంకీ గౌడ్, సాగర్ గౌడ్, విజయ్ గౌడ్, కుమార్ గౌడ్, తేజ, ప్రజాప్రతినిధులు, యువకులు మరియు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో డ్రోన్‌ల వినియోగం రైతులకు ఎంతో ప్రయోజనకరం

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,**

భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి మండల రైతు వేదికలో సీఎస్ఆర్ నిధులతో అందజేసిన వ్యవసాయ డ్రోన్ పరికరాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో డ్రోన్‌ల వినియోగం ద్వారా తక్కువ సమయంలో, తక్కువ నీటితో పంటలకు మందులు, ఎరువులను సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చని తెలిపారు. అలాగే రైతులు నేరుగా పురుగుమందులతో సంబంధం లేకుండా పిచికారీ చేసుకునే అవకాశం ఉండటంతో ఆరోగ్యపరమైన ఇబ్బందులను కూడా తగ్గించవచ్చని చెప్పారు. ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగంలో విస్తృతంగా వినియోగించుకోవడం ద్వారా రైతులకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆపరేటివ్ అధికారి, పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అటవీ సరిహద్దు వివాదాలు పరిష్కరించి, భూముల రీ సర్వేను వేగవంతం చేయాలి

**- రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ.**
**- రైతులకు ముందస్తు సమాచారం ఇచ్చి రీ సర్వే చేపట్టాలి.**
**- భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ సమీక్ష.**

అటవీ సరిహద్దు వివాదాలను పరిష్కరించి, భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని సూచించారు.శనివారం భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూముల రీ సర్వే పురోగతి, బృందాల ఏర్పాటు, అటవీ సరిహద్దు వివాదాలు తదితర అంశాలపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ కుమార్ మాట్లాడుతూ రీ సర్వే పనులు సక్రమంగా సాగేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అటవీ సరిహద్దు వివాదాలను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రీ సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న రైతులకు కూడా వారి భూముల్లో సర్వే నిర్వహించే తేదీలను ముందుగానే తెలియజేసి, వారు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రీ సర్వే సందర్భంగా క్షేత్రస్థాయి రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. రీ సర్వే పనులకు అవసరమైన అదనపు రోవర్ పరికరాలను ప్రభుత్వం తగిన సంఖ్యలో సమకూరుస్తుందని తెలిపారు. భూ భారతి తరహాలో రీ సర్వే కోసం ప్రత్యేకంగా కొత్త పోర్టల్‌ను అందుబాటులోకి



తీసుకురానున్నట్లు వెల్లడించారు. సిబ్బంది, పరికరాలను సమర్థంగా వినియోగించుకొని పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, సర్వే, భూ రికార్డుల శాఖ సహాయ సంచాలకులు కిషన్ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్లు నితీష్, మల్లేశ్వర్‌రావు, సర్వేయర్ గుణవంత్‌రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలి



**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.**
**- పీఎం రాహత్ పథకం ద్వారా రూ.1.50 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స.**
**- పథకం అమలుకు అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా నమోదు కావాలి.**
**- ఈ-డీఏఆర్ పోర్టల్‌లో ప్రతి ప్రమాద కేసు నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలి.**
**- ప్రతి ఆరోగ్యశ్రీ ఆసుపత్రి, సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ వివరాలను మ్యాపింగ్ చేయాలి.**
**- పీఎం రాహత్ పథకం సమర్థవంతమైన అమలుతో ఏటా రూ.100 కోట్ల వరకు ఆరోగ్యశ్రీ నిధుల ఆదా.**
**- ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రమాద కేసుల ఆన్‌లైన్ నమోదు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారి.**
**- రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలి.**

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో వైద్య చికిత్స అందించి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రాహత్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రమాద బాధితులకు చికిత్స ఖర్చుతో సంబంధం లేకుండా సమీపంలోని ఆసుపత్రుల్లో తక్షణ వైద్య సేవలు అందించాలని సూచించారు. రోడ్డు ప్రమాద బాధితుల చికిత్స పథకం–2025 కింద పీఎం రాహత్ పథకం అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో కలిసి హాజరయ్యారు.పీఎం రాహత్ పథకం అమలు విధానం, ఆసుపత్రుల్లో బాధితులకు వైద్య సేవలు అందించే ప్రక్రియ, ప్రమాద వివరాల నమోదు, క్లెయిమ్‌ల ఆమోదం, నిధుల విడుదల తదితర అంశాలను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడికి వైద్య చికిత్స అందించడం అత్యంత కీలకమని తెలిపారు. గోల్డెన్ అవర్‌లో తగిన చికిత్స అందించడం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రమాద బాధితులను చికిత్స ఖర్చుల గురించి ఆలోచించకుండా సమీపంలోని ప్రభుత్వ లేదా పథకం పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు.పీఎం రాహత్ పథకం కింద అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు ఒక్కొక్కరికి రూ.1.50 లక్షల వరకు చికిత్స ఖర్చును నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో ఈ పథకం కింద చికిత్స పొందుతున్న ప్రమాద బాధితుల సంఖ్య తక్కువగా ఉందని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పథకం ప్రయోజనాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని ఆదేశించారు.పీఎం రాహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఏటా సుమారు రూ.100 కోట్ల వరకు ఆరోగ్యశ్రీ నిధులను ఆదా చేసే అవకాశం ఉందని తెలిపారు. ప్రమాద బాధితులకు మొదట పీఎం రాహత్ పథకం కింద నిర్దేశిత పరిమితి వరకు చికిత్స అందించాలని, ఆ పరిమితి దాటిన తర్వాత కూడా వైద్యపరంగా అవసరమైతే నిబంధనల ప్రకారం ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించి బాధితుల ప్రాణాలను కాపాడాలని సూచించారు.

**పథకం అమలుకు అన్ని ఆసుపత్రులు నమోదు కావాలి.**

పీఎం రాహత్ పథకాన్ని అమలు చేసేందుకు జిల్లాల్లోని అన్ని ఆసుపత్రులు సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులన్నీ పథకం అమలుకు అవసరమైన నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. నమోదైన ఆసుపత్రుల్లో ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అర్హులైన బాధితులకు పథకం ప్రయోజనాలు అందకుండా ఉండే పరిస్థితులు తలెత్తకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ, పథకం పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రులు రోడ్డు ప్రమాద కేసులను నేషనల్ హెల్త్ అథారిటీకి చెందిన టీఎంఎస్ 2.0 పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఈ–డీఏఆర్ (వణూ=) పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు అవసరమైన ధ్రువీకరణలు, ఆమోదాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**ఈ–డీఏఆర్‌లో ప్రతి ప్రమాద కేసు నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలి.**

ప్రమాదం జరిగిన 24 గంటల్లోపు నమోదైన కేసులకు సంబంధించి ఆసుపత్రుల నుంచి వచ్చే ధ్రువీకరణ అభ్యర్థనలను పోలీసు అధికారులు వెంటనే పరిశీలించి ఈ–డీఏఆర్ పోర్టల్‌లో ఆమోదించాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రమాద కేసుల వివరాల నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. ప్రమాద వివరాల నమోదు లేదా పోలీసు ధ్రువీకరణలో జాప్యం కారణంగా బాధితులకు చికిత్స అందడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని తెలిపారు.ఆసుపత్రులు సమర్పించిన చికిత్స క్లెయిమ్‌లను సంబంధిత పోర్టల్‌లో పరిశీలించి ఆమోదించిన అనంతరం, పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ూఖీమీ) ద్వారా ఆసుపత్రులకు నిధులు విడుదల చేసే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు టీఎంఎస్ యూఎంపీ పేయర్ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను ఎప్పటికప్పుడు పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన ఆమోదాలు అందించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బాధ్యతల మార్పిడి జరిగినప్పుడు పోర్టల్‌లో సంబంధిత అధికారి వివరాలు, జిల్లా అధికారిక ఈ–మెయిల్, మొబైల్ నంబర్లను వెంటనే నవీకరించాలని తెలిపారు. పథకం అమలులో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ నియమించిన ఫిర్యాదుల పరిష్కార అధికారి ద్వారా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు.

**రోడ్డు ప్రమాద ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలి.**

ప్రతి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలని, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎస్ ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాల్లో ప్రమాదాల వివరాలు, బాధితులకు అందుతున్న వైద్య సేవలు,



పెండింగ్ కేసులు, క్లెయిమ్‌ల ఆమోదం, ఆసుపత్రులకు నిధుల చెల్లింపులపై సమీక్షించాలని సూచించారు.జాతీయ సమాచార కేంద్రం (ఎన్‌ఐసీ) జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారిని జిల్లా రోడ్డు భద్రతా కమిటీలో క్రియాశీల సభ్యుడిగా చేర్చి, ఈ–డీఏఆర్, పీఎం రాహత్ పోర్టల్ల నిర్వహణకు అవసరమైన సాంకేతిక సహకారం పొందాలని తెలిపారు. ఆరోగ్య, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, బాధితులకు చికిత్స పూర్తికాకముందే పథకానికి సంబంధించిన ప్రక్రియల కారణంగా ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి చేసే పరిస్థితి రాకుండా చూడాలని స్పష్టం చేశారు.పథకంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నెక్స్ట్‌జెన్ ఎం–పరివాహన్ (చీవ×+వఅ ఎూఖతీఅఝష్ట్రఙఅ) మొబైల్ యాప్ వినియోగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా రోడ్డు ప్రమాదాల సమాచారం అందించడం, క్లెయిమ్‌ల స్థితిని తెలుసుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

**ప్రతి ప్రమాద కేసును పీఎం రాహత్ పథకం కింద నమోదు చేయాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో పీఎం రాహత్ పథకాన్ని తక్షణమే అమలులోకి తీసుకువచ్చి, ప్రమాద కేసులను ఈ పథకం కింద నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలో జరిగే ప్రతి రోడ్డు ప్రమాద కేసును నమోదు చేసి, అర్హులైన బాధితులకు పథకం ద్వారా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లాలోని ప్రతి ఆరోగ్యశ్రీ ఆసుపత్రి పీఎం రాహత్ పథకంలో వెంటనే నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల పూర్తి వివరాలను సేకరించి, సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) వివరాలతో మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఆసుపత్రులు, సంబంధిత పోలీసు అధికారుల మధ్య నిరంతర సంప్రదింపులు ఉండేలా చూడాలని, ప్రమాదం జరిగిన వెంటనే కేసు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసేలా పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సమన్వయంతో పనిచేస్తూ, అన్ని ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల నమోదు, పోలీస్ స్టేషన్ అధికారుల వివరాల మ్యాపింగ్, ప్రమాద కేసుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోడ్డు ప్రమాద కేసుకు సంబంధించి ఆసుపత్రి, పోలీసు శాఖలు వెంటనే స్పందించి అవసరమైన వివరాలను నమోదు చేయడంతో పాటు, ధ్రువీకరణలు, ఆమోదాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, బాధితులను సకాలంలో ఆసుపత్రులకు తరలించేలా పోలీసు, వైద్య, రవాణా, రహదారులు మరియు భవనాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పీఎం రాహత్ పథకం కింద నమోదైన కేసులు, బాధితులకు అందించిన చికిత్స, పెండింగ్ ఆమోదాలు, ఆసుపత్రులకు చెల్లించాల్సిన నిధులపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అర్హులైన ప్రతి ప్రమాద బాధితుడికి పథకం ప్రయోజనాలు అందేలా చూడాలని, ఆసుపత్రుల నమోదు లేదా పరిపాలనా ప్రక్రియల కారణంగా అత్యవసర వైద్య చికిత్సలో ఎలాంటి జాప్యం జరగకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గోపాల రావు, ఆర్&బీ ఈఈ, జిల్లా రవాణా అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోషకాల ఘని..సీతా ఫలం



పేదోడికి అందుబాటులో ఉండి, ఉత్తమ పోషక విలువలు కలిగిన ఫలం సీతాఫలం. దీన్ని పేదోడి యాపిల్ అని కూడా పేరొచ్చింది. పల్లెటూరి మధురఫలం సీతాఫలం. ప్రతి సీతా కాలంలో ఈ ఫలాలు లభిస్తాయి. నిరుపేద కుటుంబాల జీవనాధారం అయితేడ పేదోడి నోటికి తియ్యటి ఫలహారం అవుతోంది. ఎన్నో పోషక విలువలు, ఎన్నో ఔషధ గుణాలు ఉన్న ఈ చెట్టుకి వర్షపునీరే ప్రాణదారం. ఎలాంటి ఎరువులు అవసరం లేకుండానే మధురమైన ఫలాలను అందించడంలో సాటి లేదు. పోషక విలువలు పుష్కలంగా ఉన్న సీతాఫలాలను ప్రజలందరూ ఎంతో ఇష్టంగా తింటారు.

**పోషక విలువలు పుష్కలం** పోషకాలు అధికంగా ఉండడంతో సీతాఫలం పండు తియ్యగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ ఈ పండును ఇష్టంతో తింటారు. దీంతో మంచి ఆరోగ్యం కూడా లభిస్తుంది. మాంసకృతులు, పీచు, ఖనిజ లవణాలు, విటమిన్లు, శరీరానికి శక్తినిచ్చే కొవ్వు పుష్కలంగా ఉంటాయి. ఇందులో లభించే మెగ్నీషియం శరీర పనితీరును మెరుగుపర్చి గుండెజబ్బుల నుంచి కాపాడుతుంది. సీజన్‌తో పాటు వచ్చే ఈ పండ్లను ప్రతి ఒక్కరూ కచ్చితంగా తీసుకోవాలని వైద్యనిపుణులు సూచనలు ఇస్తారు.సీతాఫలం పండ్లు అమ్మడానికి ప్రధాన రహదారులు జిల్లా మండల కేంద్రాల్లో అమ్ముతున్నారు చుట్టూ పక్కన అడవులు పొదలు ఉన్న దగ్గర ఈ పండ్లను తెంపి రోడ్ల మీద అమ్ముతున్నారు .రోజంతా పండ్లను తీసుకుని ఎన్నో కుటుంబాలు అమ్ముకుని జీవనాధారంగా మలుచుకుంటారు. ఈ పండ్లను ప్రధాన రోడ్ల పక్కన పండ్ల మార్కెట్స్ లో అమ్ముతారు. సీతాఫలాన్ని తెలంగాణ గ్రామాల్లో సీతల్పండు అని పిలుస్తారు. శాస్త్రీయంగా సీతాఫల చెట్టు 'అనోనాసియా' అనే కుటుంబానికి చెందింది. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా రెండు వేలకుపైగా రకాలున్నాయి. చెట్టుకు పూచే పూలన్నీ కాయలుగా కాసే ఏకైక చెట్టు. అవి ఎదిగి పక్వానికి రావడానికి సుమారు ఇరవై ఐదు వారాల సమయం పడుతుంది. కాయ పండు అయ్యాక గుజ్జు ఏర్పడి ఒక్కో గింజ చుట్టూ విడివిడిగా అది అత్తుకునిపోతుంది. పండులోని గింజల సంఖ్యలను బట్టి దాని చర్మంపై గుండ్రని భాగాలుంటాయి. సీత్పలకాయలను తెంపి, తీసుకొచ్చి మక్కబెడుతారు. అవి పండుగా మారిన తరువాత తినటం, అమ్మటం జరుగుతుంది. గ్రామాల్లో అడవులు, గుట్టలు, కొండలకు వెళ్లి పెద్దఎత్తున ఈ కాయలు సేకరించి, వాటిని ఆకుల్లో కమ్మేసి కొద్దిరోజుల్లో వాటిని మాగేలా చేస్తారు. అలా మాగిన తర్వాత వాటిని మార్కెట్‌లో అమ్మకానికి తీసుకొస్తారు. మరికొందరు సీత్పలకాయలను కాల్చి, అందులోని గుజ్జును తినడానికి ఇష్టపడుతుంటారు. ఈ సీజన్‌లో సీతాఫలాలకు అధిక డిమాండ్ ఉంటుంది. సీతా ఫలాల బుట్టకు రూ.300 నుంచి రూ.400ల వరకు మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. సీతాఫలాల విక్రయానికి హైదరాబాద్ సాగర్ రహదారి కేరాఫ్‌గా మారింది. హైదరాబాద్ నుంచి సాగర్‌వైపు, సాగర్ నుంచి నగరం వైపు రాకపోకలు సాగించే ప్రయాణికులు పెద్దఎత్తున పండ్లు కొనుగోలు చేస్తుంటారు. నిజామాబాద్ నుంచి ఇబ్రహీంపట్నం వరకు ఇబ్రహీంపట్నం నుంచి బీఎన్‌రెడ్డి వరకు పెద్ద ఎత్తున కొందరు సీతాఫలాలు విక్రయించి జీవనోపాధి పొందుతున్నారు.

**ఈ సారి వానలు తక్కువగా పడటంతో తక్కువుగా కాశాయి** వర్షాలు తక్కువ కురువడంతో సీతాఫలాలు ఈసారి తక్కువగా కాశాయి. అడవిలో ఉన్న చెట్లకు విరివిగా కాయలు వచ్చాయి. సీతాఫలాలు విరివిగా దొరుకుతుండటంతో వాటిని తెంపుకొని, మాగబెట్టి నగరానికి తరలించి, ఉపాధి పొందుతున్నారు అన్ని ప్రాంతాల్లో ,మార్కెట్‌లో సీతాఫలాలు బుట్టకు రూ.300ల నుంచి రూ.400ల వరకు విక్రయిస్తున్నారు సీతాఫలాలు తీసుకుందాం ఆరోగ్యంగా ఉందాం

**కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా 9848445134**

# నషా ముక్త్ భారత్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి.

**- గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ ఐఏఎస్.**



నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా అక్టోబర్ 28న నిర్వహించనున్న కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, భారత రెడ్‌క్రాస్ సంస్థ తెలంగాణ రాష్ట్ర శాఖ చైర్మన్ దాన కిషోర్ ఐఏఎస్ సూచించారు.శనివారం జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా రెడ్‌క్రాస్ శాఖల ప్రతినిధులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కార్యక్రమాల ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ములుగు సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అక్టోబర్ 28న నిర్వహించనున్న ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీ, రక్తదాన శిబిరాలకు ఏర్పాట్లు చేపట్టాలని దాన కిషోర్ సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, మత్తు రహిత సమాజ నిర్మాణంలో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, సెక్రటరీ రాజి రెడ్డి, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తనిఖీ కేంద్రం ఏర్పాటు

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,**

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ధాన్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.శనివారం పౌర సరఫరాల శాఖ, పోలీస్, పంచాయతీ శాఖల అధికారులు సిబ్బందితో కలిసి సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర లభించేలా చూడటంతో పాటు, పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యాన్ని అక్రమంగా తెలంగాణలోకి తరలించకుండా నిరోధించేందుకు ఈ తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు తావులేకుండా, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.కాళేశ్వరం అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద పోలీసు, పౌర సరఫరాల శాఖ అధికారులు సమన్వయంతో 24 గంటల పాటు నిరంతర తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. సరిహద్దు దాటి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశిం చారు.రైతుల సంక్షేమం, పండించిన పంటకు మద్దతు ధర కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, పోలీస్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com